మార్చి - 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| క్రైస్తవులు భయపడతగునా | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| యోకెబెదు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| సాక్ష్యము | చంద్రకుమారి, నెల్లూరు | 12 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 16 |
| బైబిలు కథలు-మోషే మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| యౌవనస్థుల యెడల దేవుని ప్రేమ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

అప్పుడే మార్చి నెలలో ప్రవేశించాము. పరీక్షలు వ్రాయడానికి ఈ నెల కొరకు విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. పరీక్షలు, టెన్షన్లు. ఎప్పుడూ ప్రార్థించని వారు కూడా ప్రార్థనలు చేసున్నారు.

క్రొత్త మనల్ని భయపెడుతుంది. రేపటి రోజు మానవులకు క్రొత్తరోజు. రేపు ఇంతకముందు ఎన్నడూ రాలేదు. మరలా మన కొరకు రాదు. మనల్ని వెంబడిస్తూ, భయపెడుతూ వస్తున్న క్రొత్తరోజును చూసి భయపడవద్దు అన్నాడు ప్రభువు. రేపటిని గూర్చి చింతింపకుడి రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును అన్నాడు.

అసలు మనుష్యులు భయపడటానికి ముఖ్యకారణం దేవుని మరచిపోవటం. మనం మరణించేటంత వరకు మనల్ని విడువక ఎడబాయక కాపు కాస్తున్న దేవుని వాగ్దానాన్ని గ్రహించకపోవటం. యెహోవా నా కాపరి అని నమ్మకపోవటం. కొందరు అన్ని విషయాలలో సమృద్ధిగా ఉండినా, వారికి రేపు అనే విషయం ఆందోళన కలిగిస్తుంది. కొందరు వచ్చేవారం గురించి, మరికొందరు వచ్చే నెల గురించి, మరి కొందరు వచ్చే సంవత్సరం గురించి భయపడతుంటారు. అందుకే ప్రభువు ఏనాటి కీడు ఆనాటికే చాలును అన్నాడు. అంటే మనం ఈ రోజు విషయం సంతృప్తి కలిగి ఉండమని. అన్నిటికంటే ముఖ్యమైనది మనం విడిచి వచ్చిన మార్గము మనం మరచిపోతుంటాము. మనం నడవబోయే మార్గాన్ని గురించి దిగులు పడటానికి కారణం ఇదే. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రభువునుబట్టి ధైర్యముగా ఉండమని మనవి చేస్తున్నాను.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు **9440217726** నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

5

## (అపొస్తలుడు మూడవభాగం)

**– కొడవటికంటి**

ఓడ చాలా పెద్దది. ఈజియన్ సముద్రములో ఓడలన్నీ పెద్దగానే ఉన్నాయి. రోమా పట్టణము నుండి తూర్పుగా ప్రయాణం చేయు రాచబాట. అందువల్ల ఓడల సముదాయం ఎక్కువగా ఉంది. నెయపొలి రేవు చేరితే ఇక అంతా నేలమీద ప్రయాణం. ఓడ చాలా సదుపాయాలతో ఉంది. క్రొత్త ఓడ, ఈ ఓడలన్నీ ఫినీషియాలో తయారైనవే. దాదాపు 150 మైళ్ళ ప్రయాణం. మార్గమధ్యంలో కొన్ని దీవుల దగ్గర ఆగవలసి వచ్చినందున నాలుగు రోజుల ప్రయాణమయ్యింది. సమొత్రాకేలో ఏమీ చూడాలనిపించలేదు. చిన్న పట్టణము అయినందున ఏమి తోచలేదు. మనసంతా శూన్యంగా అనిపించింది. ఏదో అర్థంకాని వెలితి. లుస్త్రలో ఉన్నప్పుడు ఎటు చూసినా తెలిసిన ముఖాలే. ఈ ప్రదేశంలో కొత్త ముఖాలు. తన వారందరిని విడిచి చాలా రోజులయ్యింది. అయినా కొన్ని సంవత్సరాలు అయినట్లు అనిపిస్తుంది. ఇక్కడ వారి భాష కూడ అర్థం కావటం లేదు. సీల మామూలుగానే మితభాషి. ఆయన హృదయంలో ఏమి ఉందో ఎవరూ కనుక్కోలేరు. ఈ ప్రాంతంలో ఎటు వెళ్ళినా లూకా స్వంత ఊరిలో జనాన్ని పలకరించినట్లు అందరితో మాట్లాడు తున్నాడు. పౌలు ఈ ప్రాంతమంతా తన సొంత వ్యాపారాన్ని ప్రారంభించబోయే వానిలా అన్ని ప్రదేశాల్లో యూదులు ఎక్కడెక్కడ ఉంటున్నది, వారి స్థితిగతులు తెలుసుకుంటున్నాడు.

తన ఒంటి తత్వానికి తోడు సముద్రజ్వరం వచ్చినట్లుగా అనిపిస్తుంది. క్రొత్తగా సముద్ర ప్రయాణం చేసే వారికి ఈ జ్వరం వస్తుందని విన్నాడు. రాత్రులు ఒంటరిగా ఉన్నప్పుడు అవ్వ లోయి పిలుస్తున్న స్వరం వినబడినట్లు ఉండేది. అప్పుడు కళ్ళనీళ్ళ పర్యంతమయ్యేది.

మరునాడు ఓడ బయలుదేరినప్పుడు పౌలు ఎక్కువ సమయం గదిలోనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. "రెండవ సాయంకాలం నికొపొలి చేరుతాము" అన్నాడు లూకా. సీల ముఖంలో క్రొత్త వెలుగు ప్రకాశించటం చూశాడు తిమోతి. పాపం ఆయనకు కూడ ఈ సముద్ర ప్రయాణం బడలిక కలిగించిందేమో అనుకున్నాడు. ఆ మధ్యాహ్నం నుండి అందరూ ఓడ పైభాగానికి చేరారు. లూకా లేచి నిలుచుని ఈశాన్యము వైపున ఉన్న ఒక చిన్న ద్వీపము వైపు వేలు చూపిస్తూ "అది తాసోను" అని తిమోతిని పిలిచి "జూలి యస్ సీజర్ చరిత్ర తెలుసా నీకు?" అన్నాడు. తిమోతి తలూపాడు తెలుసన్నట్లు. "ఆ కనిపించే దీవిలోనే కాషియస్ శవాన్ని రహస్యంగా పాతిపెట్టటానికి నియోపోలిస్ యుద్ధ భూమి నుండి కొందరు సైనికులతో బ్రూటస్ పంపించాడు. ఆంటనీ, అగస్టస్‌లతో నియోపోలిస్‌లో యుద్ధము జరిగి నప్పుడు అంటే ఇప్పటికి దాదాపు వంద సంవత్సరాల క్రితం అన్నమాట" చెప్పాడు లూకా. "అలా రహస్యంగా ఎందుకు చేశారు?" అడిగాడు తిమోతి. "కాషియస్ చనిపోయడని తిరుగుబాటు వీరులకు తెలిస్తే తిరుగుబాటు సైనికులలో మనస్థైర్యం దెబ్బతింటుందని" చెప్పాడు లూకా. "అయినా యుద్ధంలో అగస్టస్ గెలిచాడు కదా" అన్నాడు తిమోతి. "ఔను" అని మరలా ఉత్తరం వైపున ఎత్తుగా కనిపిస్తున్న ఒక పర్వతశిఖరం చూపిస్తూ "అదే నియోపో లిస్, ఇంకా ఇరవై మైళ్ళ దూరంలో ఉంది. గాలివాటంగా ఉంది, ఓడ వేగం కూడా హెచ్చింది కదూ" అన్నాడు సీల ఎప్పుడెప్పుడు నేల మీద కాలు మోపుతామా అన్నట్లుగా. నికొపొలి చేరేటప్పటికి బాగా ప్రొద్దుపోయింది. ఆ రాత్రి అందరూ సత్రంలో పండుకున్నారు. ఉదయాన్నే నిద్రలేచి సత్రం పై భాగానికి వస్తే కొండశిఖరం మీద ఒక దేవా లయం, ఒక పెద్ద విగ్రహం కనిపించాయి. కొంచెంసేపటికి పైకి వచ్చిన లూకా ఆ విగ్రహం వైపు చూచి "నికొపొలి" అన్నాడు. అంతా దాదాపు కొండ చుట్టూ నిర్మించబడింది. నికొపొలిలో అన్ని దేశాల వారు అన్ని భాషలు మాట్లాడే వారు కనిపించారు. "ఇక్కడ ఒక చిన్న సమాజమందిరం ఉంది. దాదాపు 400 సం॥లకు పూర్వం మహా అలగ్జాండర్

ఇక్కడ నుండే తన సైన్యమును ఈజియన్ సముద్రము దాటి ఆసియా ఖండంలో అడుగు పెట్టాడు" అన్నాడు లూకా. నికొపొలి అంతా తెల్లని మిద్దెలతో సూర్యకిరణాలకు మెరుస్తూ కనిపించింది. విశాలమైన నికొపొలి వీధుల్లో తిరుగుతూ అక్కడి వ్యాపారం చూస్తుంటే చాల సంతోషం కలిగింది. ఒక దుకాణం దగ్గర ఆగి "ఫిలిప్పీ ఎంత దూరం?" అని అడిగాడు. "ఎనిమిది మైళ్ళే, దారంతా నివాసాలు ఉంటాయి" అని చెప్పాడు ఆ దుకాణపు యజమాని. అక్కడ అందరూ గ్రీకువారే కనిపించారు. గుఱ్ఱపు బగ్గీలు కూడా చాలా అధునాతనంగా ఉన్నాయి. చాలా దుకాణాలలో స్త్రీలు వ్యాపారం చేస్తున్నారు. నికొపొలిని క్రొత్త ఊరు అని పిలుస్తారు ఒక గంట ప్రయాణంలో ఫిలిప్పీ చేరారు. లూకా వాళ్ళ చుట్టాల ఇంటికి తీసికొని వెళ్ళాడు. చాలా పెద్ద ఇల్లు అది. స్నానాలు చేసి పండుకుంటే ఎంతో హాయి అనిపించింది.

సాయంకాలం పట్టణం చూడటానికి బయలుదేరారు. కొండలలో కాలిబాట రహదార్లు కూడా రంగురంగు రాళ్ళతో పరిచారు. గొప్ప కట్టడాలు నికొపొలి నుండి ఫిలిప్పీ వరకు విస్తరించి ఉన్న పెద్ద కొండ సుమారు రెండువేల అడుగుల ఎత్తు ఉంది. దాని పైభాగమంతా మంచుతో కప్పబడి ఉన్నందున వాతావరణం చల్లగా ఉంది. "ఈజియన్ కనుమల భాగమే ఈ కొండ అన్నాడు" లూకా. వ్యాపార కూడలికి కొంచెం దూరంలో పదిమంది గుంపు కూడి ఉన్నారు. వారి మధ్యలో ఒక యౌవన స్త్రీ నిలబడి ఏదో మాట్లాడుతుంది. ఆ అమ్మాయి భవిష్యత్తును గురించి సోదె చెప్తుంది. చాలాకాలంగా ఇక్కడే నిలుచుండి ఉండి సోదె కొరకు వచ్చిన వారి వద్ద రుసుము వసూలు చేస్తున్నారు. ఉత్తరం వైపుగా నడుస్తుంటే ఒకచోట భవనాల సముదాయము కనబడింది. లూకా వైపు చూశాడు అది ఏమిటన్నట్లు. "అది ఈ పట్టణము నిర్మించిన రెండవ ఫిలిప్పు యొక్క కోట. అతని ఏకైక కుమారుడైన మహా అలగ్జాండర్ ప్రపంచమంతా జయించి 323వ సంవత్సరంలో తన 33వ ఏట చనిపోక ఉన్నట్లైతే ఈ కోటలో ప్రభుత్వం చేసి ఉండేవాడు. ప్రపంచమంతా జయించిన వీరుడు" అన్నాడు లూకా. "ఏ యుద్ధంలో చనిపోయాడు?" అడిగాడు తిమోతి. "యుద్ధంలో చనిపోలేదు. సింధూ దేశాన్ని జయించి, తిరుగు ప్రయాణంలో బబులోనులో మరణించాడు. అతి క్రూర స్వభావం కలిగిన వాడు. అధికంగా త్రాగుడుకు బానిసయై మరణించాడు" అన్నాడు కొంచెం కఠినంగా.

"ఒక వ్యక్తిని దేవుడు అంతగా ఎందుకు హెచ్చించాడో కదా!" అన్నాడు తిమోతి ఆలోచిస్తూ. "అలగ్జాండరు యొక్క దండయాత్ర వలన గ్రీకు భాష ప్రపంచమంతా ప్రాకిపోయింది. అంతకు ముందు ప్రపంచమంతటికి తెలిసిన భాష ఒకటి కూడా లేదు. ఈ పట్టణం గ్రీకు వారిది. అందువల్ల అలగ్జాండరుతో అతని భాష కూడా ప్రపంచాన్ని జయించింది. దాని ఫలితమే మన హీబ్రూ భాషలో మరుగైయున్న ధర్మశాస్త్రాన్ని మన భాషలో మనమే కాక ప్రపంచమంతా చదువుతున్నారు. ప్రభువు అలగ్జాండరు ద్వారా ఈ కార్యం జరిగించాడు. మన పౌలు ఈ భాషలో ప్రవీణుడు" అని ముగించాడు లూకా.

"సృష్టిలో దేవుని కార్యాలను తెలియజేయనిది ఏదీ లేదు కదా! జీవములైనను, నిర్జీవములైనను ఆయన మహిమను తెలియపరచటానికే నిర్మితమైనవి" అన్నాడు తిమోతి.

"అంతేకాదు మా పూర్వీకులు ఈ పట్టణ వాసులే. అలగ్జాండరు దండయాత్రలో ఆసియ వరకు వచ్చి అంతియొకయలో స్థిరపడ్డారు. అలగ్జాండరు యెరూషలేము మీదకు దండెత్తి వచ్చినప్పుడు యెరూషలేమును నాశనం చేయ్యాలనే తలంపుతోనే ఉన్నాడు ఆనాటి యాజకులు యూదులు బహుగా భయపడ్డారు. అలగ్జాండరు తూరును నాశనం చేసి యెరూషలేము సమీపిస్తు న్నప్పుడు ఆ రాత్రి యూదులు ఉపవాస ప్రార్థనలు చేశారు. దేవుడు వారికి ఒక దారి చూపించాడు.

మరునాడు యాజకులందరూ తెల్లని అంగీలు ధరించి యెరూష లేము వెలుపలనే ఆయనకు స్వాగతం పలికారు. అందరికంటే ముందుగా నడుస్తున్న ప్రధానయాజకుడు తన సహజ యాజక ధర్మ ప్రదర్శనతో అలగ్జాండరు పర్షియా మీద విజయం సాధిస్తాడని తను దర్శనంలో చూచినట్లు చెప్పాడు. **(సశేషం)**

8

# దేవుడు-సిరి

దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము అనుకొనినప్పుడు దేవుడు ఒక్కడు కాక త్రిత్వమైయున్నాడని తెలుస్తుంది.

దేవుడు నిర్మించిన నరుడు కూడా ఒంటరిగా జీవించ లేనట్లుగా నిర్మించబడ్డాడు. మానవ మనుగడ ఒంటరిగా సాగదు. కనుక మానవులలో ఎవరికి ఏమి ఇచ్చినా, అనుగ్రహించినా, అది సమిష్టిగా పంచిపెట్టటానికి ఇవ్వబడు తుంది కాని, తీసుకొనిన వ్యక్తి దాచిపెట్టుకోవటానికి కాదు. దాచిపెట్టిన వారిని, పనికిమాలిన ఆ దాసునివలె చీకటి లోనికి (భవిష్యత్తు అంధకారము చేయబడిన జీవితం) త్రోసి వేయబడును. అసలు మానవుడు ఎందుకు దాచిపెడు తున్నాడు? ఇతరులకు పంచిపెట్టుటకు ఆయన ఐదు రొట్టెలు, రెండు చిన్న చేపలను పట్టుకొని ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి, ఆ రొట్టెలు విరచి వారికి వడ్డించు టకు తన శిష్యుల చేతికిచ్చాడు. లూకా అయితే జనసమూహ మునకు వడ్డించుటకై శిష్యుల కిచ్చెను. జనసమూహములకు వడ్డించుటకు (ఇచ్చుటకు) అనగా ఒక మనిషి ద్వారా మరొక మనిషికి దేవుడు తన ఆశీర్వాదాలను అందజేస్తున్నాడు.

కొండమీద ప్రసంగములో యేసు "భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు" అన్నాడు. కూర్చు కొంటే ఆ ధనమును చిమ్మెట తినివేస్తుంది. చిమ్మెట కాని, తుప్పు కాని, దొంగకాని దాచిన ధనమును రహస్యంగా తీసుకొనే టప్పుడు ధనమును దాచిన వానికి హాని కలిగించకుండా తీసుకోలేదు. అసలు ధనమును ఎందుకు దాచిపెడుతున్నారు? గొప్పతనముకోసం, కన్నులారా చూసుకోవటానికి మాత్రమే కాదు కదా! అది ఒక విగ్రహారాధన. ఎలా అంటే కనపడని దేవునికి ఓ రూపము ఏర్పాటు చేసి, తద్వారా మనసులో దేవుడ్ని నిలుపుకోవటం తేలిక అని మనిషి భావించినట్లుగా అంటే రాబోయే దినాల్లో గొప్ప అపాయము, గొప్ప రోగము వస్తే, డబ్బు అవసరం. కాబట్టి దేవునికి ప్రధమ స్థాన మియ్యక డబ్బు మీద ఆధారపడుతున్నాము. ఆరోగ్యాన్ని డబ్బుతో కొనలేము, అది దేవుని కృప మాత్రమే. భవి ష్యత్తును గూర్చిన భయంతో మానవులు ఈ రోజుల్లో బిడ్డ లను చాకలేము అనుకొంటున్నారు. మనల్ని పోషిస్తున్న దేవుడు మన కాళ్ళ క్రిందనున్న మట్టిలోనుండి మనకు ఆహారం పుట్టిస్తున్నాడని ఎరుగుటలేదు.

నీతిమంతుడు విశ్వాసము వలన జీవిస్తున్నాడు. విశ్వాస మూలము కానిది ఏదో అది పాపము. ఎంత సంపద ఉన్నా, బంధు బలగమున్నా, దేవునితో సహవాసం చెయ్యకుంటే, దేవునితో నడువకుంటే ఆ జీవితం దుఃఖమయము. ఆయన మాటలను ధ్యానించాలి. ఆయన చెప్పే ప్రతిమాట మన మంచి కొరకేనని మనం నమ్మాలి. బైబిల్‌లోని అక్షర, అక్షరము ఆచరించదగినది. మనకు దేవుడిచ్చినది ఏదైనా మనం ఇతరులతో పంచుకొనినప్పుడే మనం దీవించబడి, ఈ భూమి మీద సంతోష సమాధానములతో జీవిస్తాము. మన రేపటి అవసరాల కొరకు కూడ ఆలోచించ వలసినదే! అందుకొరకు కూర్చుకొనవలసినదే! ఆ దాచి పెట్టటం కూడా జ్ఞానవంతమైనదిగా ఉండాలి. అజ్ఞానముగా దాచి పెట్టినది అనేకసార్లు హృదయవేదనకు గురి చేస్తుంది. సురక్షితముగా డబ్బు దాచుకోవాలంటే నమ్మకమైన చోటు దేవుని దగ్గర దాచు కోవటమే! డిపాజిట్ చేయవలసిన విధానములన్నీ పరిశుద్ధ గ్రంధములో సూచింపబడినవి. డబ్బు దాచుకోవటానికి కంపెనీ వారి నిబంధనలు మనం తెలుసు కున్నట్లుగా బైబిల్‌లోని నిబంధనలు తెలుసుకోవాలని మన హృదయంలో ఆశించితే దేవుడే మనకు ఆయన వాక్కు ద్వారా సహాయం చేస్తాడు.



# క్రైస్తవులు భయపడతగునా?

రెవ.డా॥ కె.జోసఫ్

మనుష్యులు గ్రహాంతర జీవులు అనే అబద్ధానికి ఎందుకు లోబడుతున్నారు? ఎందుకంటే వారు సత్యాన్ని నమ్మరు. బైబిలును చదివి మానవ చరిత్ర క్రమాన్ని గుర్తించి సత్యాన్ని గ్రహింపక దేవుని సృష్టిక్రమాన్ని తృణీకరిస్తారు. దీని కారణంగా మానవులు సాతాను మోసపు భ్రమలో పడుటకు దేవుడు అనుమతిస్తాడు. ఈ మోసము జరుగుతుందని అయితే క్రీస్తు విరోధిని, అబద్ధ ప్రవక్తను వ్యతిరేకించాలి. ప్రకటన గ్రంధంలో ప్రవచనసారంగా వ్రాయబడింది. అంత్యదినాల్లో మోసము అనేది సాతాను ముఖ్య ఆయుధంగా వాడు ఉపయోగిస్తాడు.

యేసుప్రభువు ఒలీవల తోటలోని చర్చలో తెలిపాడు. ఎవడును మిమ్మును మోసపరచకుండా చూచుకొనుడి. (లూకా 21:8) అనే మాటతో ఆయన ప్రారంభించాడు. ఈ బోధలో **"మోసము"** అనే మాట నాలుగుసార్లు ఆయన వాడాడు (మత్తయి 24)

యూరప్‌లో లక్షలమంది క్రైస్తవులు సంఘాన్ని వదిలివెళ్ళారు. దీనికి కారణం డార్విన్ తప్పుడు సిద్ధాంతం. నేడు యూరప్‌లో కొద్దిమంది క్రైస్తవులు ఉన్నారు. నేడు ఈ ప్రాంతం సువార్త చెప్పబడవలసిన ప్రాంతంగా మారిపోయింది. ఒకప్పుడు క్రైస్త్వానికి కోట్లలో ఉన్న ప్రాంతంలో నేడు రెండు శాతం మంది యూరోపియన్లు మాత్రమే సంఘానికి హాజరవుతున్నారు. క్రైస్తవ్య స్వధర్మ త్యాగమే పరిణామక్రమ సిద్ధాంతం అని చెప్పవచ్చు. ఇది కేవలం యూరప్‌కు మాత్రమే పరిమితం కాదు. ప్రపంచవ్యాప్తంగా జరిగింది. దేవుళ్ళ వలె మారటం అనే నమ్మకం. గ్రహాంతర వాసుల సిద్ధాంతాలకు వేరులు పరిణామక్రమ సిద్ధాంతం లోనివే. కాబట్టి పాత పాట క్రొత్త రాగంతో పాడినట్లు గ్రహాంతర రక్షకుడు వచ్చి అతను ఇచ్చే ముద్ర (శరీరంలోకి ప్రవేశపెట్టే ఒక పరికరం) పొంది మరొక క్రొత్త లోకంలోకి వెళ్తాము అనేది ఉన్నది.

**అంత్య దినములలో సాతానుని ప్రణాళిక :**

పరిణామక్రియ సిద్ధాంతంలోనే సాతానుని అంథ్య దినముల ప్రణాళిక ఉన్నది. వేరే గ్రహాంతర జీవుల ద్వారానే ఈ భూమిపై మానవుల ఉనికికి జీవం పడిందని ఒక హేతువాద భావాలు కల శాస్త్రవేత్త పేర్కొన్నాడు. ఈ సిద్ధాంతం జీవ పరిణామ క్రియ సిద్ధాంతంగా (పాన్స్‌పెర్ మియ) గుర్తించబడింది. మనకు భిన్నమైన జీవముతో కూడిన జీవులు ఈ విశ్వంలో ఉన్నాయని, ఇతర గ్రహాలలో నివసించేవారు మన కంటె నాగరికత, బహుశా మనకంటె స్వచ్ఛమైన నైతిక విలువలు కలిగినవారని ఈ పరిణామ క్రియ సిద్ధాంతం నమ్మేవారు చెప్తుంటారు. మానవుని క్రియలకు కారణమైన పాపము రక్షణకు ముందు క్షమింపబడాలి అనే బైబిలు దృష్టికి వ్యతిరేకముగా పై ప్రతిపాదన విబేధిస్తున్నది.

సాతానుని మోసాన్ని ప్రజలు బాగా అర్ధం చేసుకోవటానికి సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంది. మనము మన సమస్యల నుండి గ్రహాంతర రక్షకుడి సహాయంతో బయటపడతాము. మనకు పశ్చాత్తాపం అవసరం ఉండదు అనే ఆలోచనలకు ఈ సినిమాలు పెద్ద పీఠ వేస్తున్నాయి. అపవాది ప్రణాళిక చురుకుగా ఉండి తొందరగా పనిచేయచూస్తుంది. ప్రపంచ ఐక్యమతము - పోప్ ఫ్రాన్సిస్? శిరస్సుగా తన ఆశీస్సులు ఇవ్వడమే.

ఈ ప్రపంచ ఐక్యమతము ఒక వ్యక్తి ఆధీనంలో ఉంటుంది. అతడే అబద్ధ ప్రవక్త. గ్రహాంతర వాసులు మనకు సహాయం చెయ్యడానికి వచ్చేవారని, వారు మరొక గొప్ప స్థితిలోకి తీసుకొనివళ్తారు అనే అపవాది అబద్ధానికి అనేక మతాలలోనుండి వచ్చిన వారిని బలి పశువులుగా చేసే గూఢ

సిద్ధాంతం ఈ ఐక్య మతం కలిగియుంటుంది. క్రైస్తవ్యానికి బయట ఉండే మతాలన్ని మహమ్మదీయులు సైతం ఆత్మీయ గురువుల యందు ఉండె ఆత్మీయ స్థితిని నమ్ముతారు.

సంఘాలలో యోగ, ధ్యానము మరియు తూర్పు దేశ మతాచారాలు అడుగుపెట్టడానికి న్యూయేజ్ మూమెంట్ సహకరిస్తుంది. మనము మన ఆత్మీయ స్థితిని పెంచుకో గలము. ఎంత అంటే దేవుళ్ళులాగ శక్తి గలవారమని చెప్పే ఆలోచనలకు ఊతమిస్తున్నాయి. ఎవరైన శ్రమలను చూడకుండా ఉండగలరా? ఈ న్యూయేజ్ అవును అని చెప్తుంది. అసలు సిసలు ముప్పు గ్రహాంతర రక్షకుని ప్రవేశంతో ఏర్పడుతుంది. ఎవరైతే రెప్పపాటులో దేవుళ్ళుగా మారాలని ఇష్టపడతారో వారు రక్షకుని ముద్రని లేదా చిప్‌ని ధరించాలి. అప్పుడు ఇక వీరికి కష్టపడే పని ఉండదు. పౌలు దీనిగురించి థెస్సలోనీకయులకు వ్రాసిన పత్రికలో బయలుపరిచాడు.

భవిష్యత్తులో క్యారెట్ మరియు చక్కెర పాకం (దండము) వచ్చినపుడు జీవము, మరణము ఏది కావాలో ఎన్నుకొనే అవకాశం ప్రజలకు వస్తుంది. వారు ముద్రను స్వీకరించి నరకానికి పోవచ్చు లేక తృణీకరించి పరలోకానికి పోవచ్చు. మహాశ్రమల కాలంలో ఎవరైతె ముద్రను తిరస్కరిస్తారో క్రీస్తు విరోధి వారిని చంపుతాడు. క్యారెట్ అంటే మానవుడే దేవుడు. చక్కెరపాకం అనగా నిత్యనరకము.

## బింకములాడే గిబియోనీయులు :

గ్రహాంతరవాసులు ఎంతో దూరంలో లేరు. వారు మనము ఇంకను ప్రవేశింప అనుమతిలేని లోకంలో మనచుట్టూ పరిభ్రమిస్తుంటారు. అయితే వారు అక్రమంగా మానవ లోకంలోకి ప్రవేశిస్తు బయటకు వెళ్ళి ద్వివాతావరణ స్థితిలో ఉంటుంటారు. యేసు ప్రభువు కూడా ద్వి వాతావరణ వ్యక్తే. ఆయన కనబడి, మాయమై పోయే సంఘటన కలదు. తన శిలువ సంఘటన తరువాత చెదిరి పోయిన శిష్యులను ధైర్యపరచడానికి ఆరోహణమై పోయే ముందు ఇది జరిగింది. వాగ్దాన భూమిలోకి ప్రజలను నడిపించె యెహోషువ మోసపోయినట్లు – ఈ గ్రహాంతర వాసులు తాము ఖగోళంలో వేరే గ్రహాల నుండి వచ్చిన వారని ఇక్కడి వారికి సంబంధంలేదని మోసపరుస్తారు.

ఇశ్రాయేలీయులు యెరికోను నాశనం చేసినట్లు తమను నాశనం చేస్తారని భయపడిన గిబియోనీయులు కుయుక్తితో యెహోషువతో మోసపూరిత నిబంధన రద్దు చేయలేని నిబంధనను చేసుకున్నారు. ఇశ్రాయేలీయుల పాళెములోకి వెళ్ళి గిబియోను పెద్దలు ముందు మురికి వస్త్రాలు ధరించు కొని అనేక దినాల నుండి ప్రయాణం చేస్తున్నవారివలె, అలసియున్న వారివలె నటించారు. వారు ప్రయాణం చేసి గిబియోను ఇశ్రాయేలీయులు ఉన్న గిల్గాలుకు 17కి.మీ. దూరం అయినా తాము చాలా దూరం నుండి ప్రయాణించిన వారివలె నటించారు.

తాము భవిష్యత్తులో కనానులోని యోధులతోటి పోరాడేటపుడు మిత్రబృందాలు కూడా అవసరమవు తాయన్న అవిధేయతతో యెహోషువ వారితో ఒడంబడిక చేసుకున్నాడు. ఇశ్రాయేలీయులు అరణ్యంలో ఉన్నపుడు యెహోవా చేసిన క్రియలు చూచిన యెహోషువ ఎందుకు ఇలా ఆలోచించారో!? మనుష్యుని భయము వానికి ఉరి వంటిది. అయితే యెహోవా యందు నమ్మికయుంచువాడు సురక్షితంగా ఉండును. (సామె 29:25)

వచ్చిన వారితో ఇశ్రాయేలీయులు సంధి చేసుకొనిన తరువాత వారు కనానును స్వాధీనం చేసుకుంటు గిబియోను వచ్చినపుడు వారిని నాశనం చేయలేదు. ఎందుకంటె నిబంధన మీరిన శాపం వీరిమీదకు రాకూడదు కాబట్టి (యెహో 9:20). ఇదే విధమైన మోసపూరిత సంధి జరుగుట మనం చూస్తాము. కాబట్టి విశ్వాసులూ జాగ్రత్త.

## దేవుని ఎదుర్కొనుటకు సాతానుని ఆఖరి పోరాటం :

సాతాను ఈ సంకరజాతిని ఎందుకు పెంచాలను కుంటున్నాడు? గ్రహాంతర రక్షకుడి మాయకొరకు వాడికి సైన్యం కావాలి. తనను వెంబడించిన అత్యధిక దూతల కంటె ఎక్కువైన సైన్యం తయారు చేసి ఈ భూమి కొరకై జరిగే యుద్ధంలో పరలోక సైన్యంతో తలపడాలని వాడి ఆలోచన. ఆకాశంలో నుండి వాడిని పడద్రోసినపుడు గొప్ప యుద్ధం జరుగుతుందని ప్రకటన 12వ అధ్యా యంలో చెప్పబడింది. దానియేలులో వ్రాయబడిన ఆఖరి వారపు సమయం గురించి వాడికి బాగా తెలుసు. వారు దేవుని

ప్రణాళిక గురించి చదువగలడు. అర్థం చేసుకో గలడు. ఏడు సంవత్సరాల మధ్యలో వాడికి సంభవింప బోవు విషయాలు ఎరిగినవాడై అర్‌మెగిద్దోను దగ్గర పరలోక సైన్య సమూహం, యేసును ఎదుర్కొనుటకు సాధ్యమై నంత పెద్ద సైన్యాన్ని తయారుచేస్తున్నాడు.

20వ శతాబ్దపు మధ్యలో కొన్ని లక్షల సార్లు గ్రహాంతర వాసులు భూమిని సందర్శించ దాఖలాలు కలవు. వీరి రాక సంకరజాతిని నెలకొల్పటమే. వీరి బారిన పడిన అనేకమంది ఒకేమాట చెప్పసాగారు. వారిని చెరపట్టిన వారిని పురుష శుక్రణాలు, స్త్రీ అండాలు అవసరం అని. ఎందుకు? సంకరజాతి మనుష్యుల సైన్యం నెలకొల్పడానికే! ఈ సంకరజాతికి తోడు బహుశా యోవేలు 2, ప్రకటన 9లో చెప్పబడిన మిడుతల గుంపు - ఇవి మానవుల శాస్త్ర పరిశోధన ద్వారా రూపొందించ బడిన హైబ్రేడ్ మిడుతలు. మానవులకు హానిచేయడానికి సాతనుకు సహాయం చేయును. దేవుడు ఒకని తీర్పులోనికి నడుపునపుడు మనుష్యుల దష్టత్వమును మరియు అపవాది దుష్టత్వమును ఆయన ఉపయోగిం చును. కనుక మహా శ్రమలలో సాతానుని భయంకర మిడుతల సైన్యాన్ని దేవుడు సత్యాన్ని నమ్మని వారికొరకు తీర్పు తెచ్చె ఆయుధంగా వాడుతాడు.

అపవాది ఈ సంకరజాతిని పెంపొందించుటకు దేవునికి వ్యతిరేకంగా ఎందుకు పోరాడాలి? వాడు ఏం కోల్పో తున్నాడు? తన స్థానాన్ని నిలుపుకోవడానికి అలాగే యేసు ఈ భూమిని స్వాధీనం చేసుకోకుండా అడ్డుకోడా నికి ఇదే ఆఖరి అవకాశం. తన దుస్థితికి కారణం మానవుడు కాబట్టి మానవులంటె వాడికి ద్వేషం. వాడు మానవజాతిని తన ఆలోచనలతో కళంక పరచి, తద్వారా కోట్లమంది తన ముద్రను స్వీకరించి తనను ఆరాధిస్తారనే అంశంలో సంతోషి స్తుంటాడు. దేవుని వలె ఆరాధింపబడాలి అనేది వాడి జీవితకాల స్వప్నం. ఈ లోకానికి తన క్రీస్తు విరోధిని పరిచయం చేసినపుడు దానిని సాధించుకుంటాడు.

## జన్యుమార్పు పొందినవారు రక్షింపబడరు :

ఎవరైతె సాతానుని ముద్రను (చిప్) పొందుకుంటారో వారు వాని పొత్తు అవుతారు. కనుక వారికి రక్షణ ఉండదు. సంకరజాతి అంటే విభిన్న జీవుల కలయికతో జన్మించిన వారు. ఈ పద్ధతిని సాతాను ఆదికాండములో ప్రారంభించి దీని ద్వారా ప్రకటనలో దేవుని ఎదుర్కోవాలని వాడి ప్రయత్నం. ప్రకటనలో చెప్పబడిన క్రీస్తు విరోధి అపవాది స్వభావాన్ని ఈ ముద్ర ద్వారా వారి లోపలకు ప్రవేశపెట్టి నప్పుడు వారి సంపూర్ణ మానవత్వం కోల్పోతారు. పడద్రోయ బడిన దూతల స్వభావాన్ని వదులుకున్న వారు కనుక అవిధే యులైన దూతలకు క్షమాపణ లేనట్లే వీరికి క్షమాపణ ఉండదు.

ఈ ముద్రను పొందే వారికి కలిగె శిక్ష కఠినంగా ఉంటుంది. కాబట్టి దేవుడు తన కృపతో ఈ ముద్రను పొందితే ఏమి జరుగుతుందో పరిశుద్ధ దూతల చేత మానవులను హెచ్చరింపచేస్తున్నపుడు ప్రకటన 14:6, 9-11

**6. అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు భూ నివాసులకు, అనగా ప్రతి జనమునకు ప్రతి వంశమునకును ఆయా భాషలు మాటలాడు వారికిని ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసుకొని ఆకాశమధ్యమున ఎగురుచుండెను.**

**9. మరియు వేరొక దూత, అనగా మూడవ దూత వీరి వెంబడి వచ్చి గొప్ప స్వరముతో ఈలాగు చెప్పెను - ఆ క్రూరమృగము నకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటి యందేమి చేతి మీదనేమి ఆ ముద్ర వేయించుకొనినయెడల**

**10. ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రత పాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును. పరిశుద్ధ దూతల యెదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను అగ్ని గంధకములచేత వాడు బాధింపబడును.**

**11. వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును. ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారము చేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనినయెడల వాడును రాత్రింబగళ్ళు నెమ్మదిలేనివారై యుందురు.**

**(సశేషం)**

స్త్రీల విభాగము



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

# యోకెబెదు

యోకెబెదు పేరు పరిశుద్ధ గ్రంథంలో రెండుసార్లు మాత్రమే వుంది. (నిర్గమ 6:20, సంఖ్య 26:59) యోకెబెదు లేవీ కుమార్తె. ఆమె భర్తపేరు అమ్రాము. ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెర నుండి విడిపించి నడిపించిన గొప్ప నాయకుడైన మోషేకు తల్లి యోకెబెదు. ఆమెకు మోషే కంటే ముందుగా మిర్యాము అను ఒక కుమార్తె, అహరోను అను ఒక కుమారుడు ఉన్నారు. ఆమె మోషేను కనిన దినాల్లో ఫరో కఠినమైన శాసనం ఒకటి అమల్లో వుంది. అది హెబ్రీ స్త్రీలకు పుట్టిన ప్రతి మగపిల్లను చంపాలనే ఆజ్ఞ (నిర్గమ 1:16)

మంత్రసానులైన షిఫ్రా, పూయా దేవునికి భయపడి పుట్టిన మగ శిశువులను బ్రతుకనియ్యగా హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నదిలో పారవేయమనే మరొక ఆజ్ఞ ఇవ్వబడింది (నిర్గమ 1:22). అప్పుడే, ఆ భయంకర మైన కాలంలోనే యోకెబెదుకు మోషే పుట్టాడు.

యోకెబెదు ఈ భయంకరమైన పరిస్థితిలో తన చిన్న కుమారుని కొరకు యెన్ని కష్టాలు పడిందో ఊహించడం కష్టం. సైనికుల కంటబడ్డ చంటిబిడ్డని తల్లుల చేతుల్లోనుండి బలవంతంగా లాక్కొని చంపుతుంటే, నరుకుతుంటే చిన్న బిడ్డల ఏడుపులూ, తల్లుల ఆక్రందనలూ వింటూ గడిపిన భయంకర క్షణాల్లో తన బిడ్డ ప్రాణం కాపాడుకోవడానికి ఆమె చేసిన ప్రయత్నాలెన్నో వుండి వుంటాయి. సామానుల గదుల్లోను, వంట యింటి గిన్నెల్లోను దాచిపెట్టిందేమో! నిద్రలేని రాత్రులెన్ని గడిపిందో! రేయి మొదటిజామునే (విలాప 2:17) కాక రేయంతా మేల్కొని ప్రార్థించిందేమో! మూడు నెలలకే గొంతు పెంచిన తన కొడుకుని ఇక దాచిపెట్టలేని పరిస్థితిలో దేవుని మీద సంపూర్తిగా భారంపెట్టి, విశ్వాసంతో ఒక జమ్ముపెట్టె తీసుకొని దానికి జిగట మన్నును, కీలును పూసి అందులో ఆ పిల్లవానిని పెట్టి ఏటి ఒడ్డున జమ్ములో దానిని వుంచింది. (నిర్గ 2:3) ఏమి జరుగుతుందో చూడ్డానికి వాని అక్క మిర్యామును అక్కడ ఉంచింది. యోకెబెదు నిరంతర ప్రార్థన, ధృడమైన విశ్వాసం, ధైర్యం ఈ సాహసానికి ముందడుగు వేయించింది. ఎవరైనా చూసి అక్కడే చంపేస్తారేమో అనే సందేహం, భయాందోళనలు ఆమెను బాధ పెట్టలేదేమో! ఆమె విశ్వాస సహితమైన ప్రార్థనలే ఆమెకు బలం. అందుకే అంత ధైర్యంగా తన ముద్దుల కుమారుని నీళ్ళల్లో వదిలేయగలిగింది. ఆమె ప్రార్థనలు ఫలించి, ఆమె విశ్వాసం బలపడి ఆ కుమారుడు ఫరో కుమార్తె అయిన యువరాణి కంట్లో పడ్డాడు. అంతే కాదు "హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా" అని మిర్యాము అడిగినప్పుడు తన తల్లినే పిలుచుకొని వచ్చింది. యోకెబెదుకు ఆ బిడ్డను అప్పగించి, "నాకొరకు ఈ బిడ్డను పాలిచ్చి పెంచుము" అని ఆ యువరాణి అనిన ప్పుడు తనే ఆ బిడ్డకు తల్లినని తెలియ కుండా జాగ్రత్తపడి తన కుమారుని తన కౌగిట్లో చేర్చుకుంది.

అమితానందంతో తన బిడ్డను తన గుండెలకు హత్తుకొని ఇంటికి తీసుకొనిపోయి ఉండవచ్చు. తను నమ్మిన దేవుడు నమ్మదగినవాడని, ఆయనను నమ్మినవారిని ఎన్నడు సిగ్గుపరచడని అనుభవపూర్వకంగా తెలుసుకున్న ఆ తల్లి ఎంతో ఆనందంతో దేవుని స్తుతించి వుండవచ్చు.

ప్రార్థించి సాధించిన తల్లి విశ్వాస జీవితం అహరోను, మిర్యాములు చూస్తూనే ఉన్నారు. అప్పటికి మిర్యాముకు ఏడు సంవత్సరాలు అహరోనుకు మూడు సంవత్సరాలని ఇతర గ్రంధాల నుండి తెలుసుకోవచ్చు. అంత చిన్న

వయసునుండే తల్లినుండి నేర్చుకున్న పాఠాలు వారిలో బాగా హత్తుకొని పోయాయి. ఇప్పుడు మోషే కూడా తల్లి ఒడికే చేరి ఉగ్గుపాలతోనే నేర్చుకొంటున్నాడు. ఏ తల్లి అయినా తన బిడ్డలకు తనలోని గుణగణాలనే నూరిపోయగలదు. అవి మాత్రమే వారిలో ఇమిడి పోగలవు. అంతకంటే అధికంగా ఆమె ఏమీ చేయలేదు. యొకెబెదు అదే చేయగలిగింది. అంత మంచి గుణాలు కలిగిన తల్లిని కలిగి ఉండడం ఈ బిడ్డలకు ఎంత ఆశీర్వాదకరం! ఆమె లోని విశ్వాసం, ప్రేమ, పట్టుదల, ధైర్యం, ఓర్పు, చురుకుదనం చిన్నతనం నుండే బిడ్డలు నేర్చుకుంటూ వున్నారు.

అందుకే వారు ముగ్గురూ దేవుని సేవకులైనారు. ఎవరో ఒకరిని దేవుని సేవకు ఇవ్వాలని ఆమె తలంచలేదు. తన బిడ్డలు ముగ్గురూ ఆయన సేవకే అంకితమగునట్లు సంపూర్ణ సమర్పణ కలిగినవారుగా వుండునట్లు తన నడవడినే సరిచేసుకుంది. దేవుడే వారి విశ్వాస సమర్పణలను చూచి ఏర్పాటు చేసుకొన్నాడు. “మిమ్మును నడిపించుటకై మోషే, అహరోను మిర్యాములను పంపించితిని”, మీకా 6:4లో చెప్తున్నాడు. జమ్ము పెట్టెలో దొరికిన బిడ్డను చూచి వీడు హెబ్రీయులలో ఒకడని ఫరో కుమార్తె చెప్పగానే (2:6) నీ కొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్ళి హెబ్రీస్త్రీలలో ఒక దానిని పిలుచుకొని వత్తునా? (2:7) అని యువరాణితో ఏడేళ్ళ మిర్యాము అడగడం విచిత్రంగానే ఉంది.

అది ఆమెకు తల్లి ద్వారా వచ్చిన ధైర్యమూ, విశ్వాసమూ ఇశ్రాయేలీయులను నడిపించుటలో మోషే, అహరోనులకు ఎంతో సహాయకారిగా, ప్రవక్తిగా ఉండి తంబురను, చేత పట్టుకొని స్త్రీలందరు తంబురతోను నాట్యముతోను, పాటలు పాడుచు నడిపించిన స్త్రీ మిర్యాము (నిర్గ 15:20). తన ప్రజలను శత్రువుల నుండి రక్షించి సముద్రమును పాయలుగా చేసి ఆరిననేలపై నడిపించిన దేవుని స్తుతించి ఘనపరచింది ఇంత భక్తి, విశ్వాసమూ, త్యాగమూ తల్లి వలన అలవడినవనుటలో సందేహం ఏముంది? ఇశ్రాయేలీయులను నడిపించిన గొప్ప నాయకుడు మోషే. అయినా మోషే నత్తివాడైనందున అహరోను మోషే నోటికి నోరుగా నుండి మోషేకు బదులుగా జనులతో మాటలాడి వారిని నడిపించాడు.

“నేను నీ నోటికి, అతని నోటికి తోడైయుండి మీరు చేయవలసిన దానిని బోధింతును” అని యెహోవా సెల విచ్చెను (నిర్గమ 4:15).

యెహోవా – మోషేను ఎదుర్కొనుటకు అరణ్యము లోనికి వెళ్ళుమని అహరోనుతోచెప్పగా అతడు వెళ్ళి దేవుని పర్వతమందు అతని కలుసుకొని అతని ముద్దు పెట్టు కొనెను (4:27). అప్పుడు మోషే యెహోవా చెప్పినదంతయు అహరోను కు చెప్పాడు. అహరోను కర్రను పడవేయగానే అది సర్పమాయెను (నిర్గ 7:10). అహరోను ఐగుప్తు జలములమీద తనచెయ్యి చాపెను. అప్పుడు కప్పలు ఎక్కి వచ్చి ఐగుప్తు దేశమును కప్పెను (8:6).

అహరోను తన కర్రను పట్టుకొని చెయ్యి చాపి ఆ దేశపు ధూళిని కొట్టినపుడు పేలు మనుష్యుల మీదను జంతువుల మీదను ఉండెను (8:17). ఈలాగు చాలా అద్భుతాలు అహరోను ద్వారానే జరిగాయి. కోరహు, దాతాను, అబీరాములు అహరోను యాజకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినపుడు యెహోవా అహరోను యాజక త్వమును స్థిరపరిచాడు. దానికి సూచనగా అహరోను కర్ర చిగిర్చి, పువ్వులు పూచి, బాదము పండ్లు గలదాయెను. అది శాసనముల యెదుట ఉంచబడింది (హెబ్రి 9:4). చిగురించిన అహరోను చేతికర్ర మందసములో ఉంచబడి నట్లు కనబడుతూ ఉంది. ఇంతగా దేవుడు ఏర్పరచుకొనిన అహరోను భక్తి విశ్వాసములు చిన్నతనము నుండి తన తల్లి దగ్గరనుండి నేర్చుకొనినవే! ఇక మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెర నుండి విడిపించి వాగ్దాన భూమిలోనికి నడిపించాడు. ఇశ్రాయేలీయుల సణుగులు, విసుగులు సహించి దేవునితో ముఖాముఖిగా మాట్లాడుచు దేవుని చిత్త ప్రకారం వారిని సంతృప్తిపరుస్తూ నడిపించాడు.

యెహోవా ఇల్లంతటిలో నమ్మకమైన వాడని (సంఖ్యా 2:7) యెహోవాయే సెలవిచ్చెను. యెహోవా అతనితో ముఖాముఖిగా మాట్లాడి దేవుని మహిమను చూచినవాడు. మోషే భూమిమీదనున్న వారందరిలో సాత్వికుడు యెహోవా ఆయనను గూర్చి సెలవిచ్చాడు. (సంఖ్యా 12:3) ఇతడు మొదటే అన్యాయాన్ని సహించలేని జాలిగుండె గలిగి పొరుగువారు పోట్లాడుకోవడం చూడలేకపోయాడు. (నిర్గ

2:11) మిద్యాను యాజకుని కుమార్తెలు మందకు నీళ్ళుపెట్టాలని నీళ్ళు చేది తొట్లను నింపుకుంటూ వుంటే మందకాపరులు వచ్చి వారిని తోలివేశారు. అప్పుడు మోషే లేచి వారికి సహాయము చేశాడు. (నిర్గమ 2:16,17)

అతని విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనముకంటే క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొని, అల్ప కాలపు పాప భోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించాడు (హెబ్రీ 11:24-29). ఎర్ర సముద్రమును పాయలుగాచేసి ఆరిననేలపై ఇశ్రాయేలీయు లను నడిపించాడు. దేవునితో మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలను చేయగలిగాడు. బండ నుండి నీళ్ళు, ఆకాశమునుండి మన్నాను కురిపించాడు. ఇన్ని అద్భుతాలను చేయగలిగిన భక్తి విశ్వాసాలు మోషేకు తన తల్లినుండి ప్రాప్తించినవే కదా!

ఇలాంటి గొప్ప వనితలను గూర్చి వాక్యములో వ్రాయబడియుండగా మనము వాటిని పఠించి, ధ్యానించి అనుసరించడం ఎంతో ప్రాముఖ్యం. యొకెబెదు బిడ్డలు ముగ్గురూ దేవుని సేవలోనే ఉండగలిగే ఆశ, ఆసక్తి - తల్లి విశ్వాస ప్రార్థనా జీవితమే అని మనకు బాగా తెలుస్తూవుంది. యొకెబెదు లాంటి జ్ఞానమూ, చురుకు దనమూ, ధైర్యమూ, విశ్వాసమూ, ప్రార్థనా జీవితము అనుగ్రహించునట్లు పరిశుద్ధాత్మ దేవుడు ప్రతి తల్లికీ సహాయము చేయునుగాక!

### మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు

| | |
|---|---|
| Name | : K. Joseph |
| A/c Number | : 10957380353 |
| Bank | : State Bank of India<br>Main Branch, Ongole |
| IFSC Code | : SBIN0000890 |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

**15వ పేజీ తరువాయి....**

నేను సత్యము గ్రహించేలా చేస్తున్నాడని గ్రహించేకొద్దీ నా హృదయంలో యేసయ్యపై ఉన్న ద్వేషం కన్నా ఇప్పుడు యేసయ్యపట్ల రెట్టింపు ప్రేమ కలుగుతుంది. నా కన్నుల వెంట కన్నీరు ప్రవిస్తుంది. యోహాను సువార్తలో "మీ హృద యమును కలవరపడ నియ్యకుడి. దేవునియందు విశ్వాస ముంచుచున్నారు, నాయందును విశ్వాసముంచుడి" అన్నమాట ప్రకారం ఆయనయందు విశ్వాసం ఉంచాను. ఎందుకంటే నేను వెళ్ళి స్థలం సిద్ధపరుస్తానని చెప్పాడు. నా హృదయంలో ప్రభువును రక్షకునిగా అంగీకరించాను. నా అనుమానాలన్ని నివృత్తి అయ్యాయి కాబట్టి నేను బాప్తిస్మం తీసుకుంటానని మా వారితో చెప్పాను. ఆయన ఎంతో సంతోషించి పాస్టరు గారితో చెప్పి నేను ప్రభువును నా స్వరక్షకునిగా బహిరంగంగా ఒప్పుకొనుటకు సహాయ పడ్డారు. 1996 సెప్టెంబరు 29 ఆదివారం ప్రభువును నా రక్షకునిగా అంగీకరించి మొట్టమొదటిసారిగా ఆలయంలోకి ప్రవేశించాను. "నన్ను వెదకని వారికి నేను దొరికితిని" అని బైబిల్లో చెప్పబడినట్లు నేను యేసును వెదకనప్పటికీ ఆ ప్రభువు నాకు దొరికాడు. దేవునికి స్తోత్రములు!

**17వ పేజీ తరువాయి....**

పూర్వకంగా మొదలుపెట్టాలి. లేకుంటే అసలు మొదలు పెట్టవద్దు. నా ఆశీస్సులు ఎప్పుడూ నీకుంటాయి. కాని ఎప్పుడూ దేవుని సేవ కొరకు ప్రాకులాడుతూ, యేసుక్రీస్తు ప్రభువు కొరకే జీవించాలి". అప్పుడు ఆగ్నెస్ చర్చి ప్రీస్ట్‌గారిని అడిగింది "నేను దేవుని పిలుపును ఎలా తెలుసుకోగలను? ఆయన పిలుపు ఏమైయున్నదో తెలుసుకొనుట ఎట్లు?"అని. అప్పుడా ప్రీస్ట్‌గారు ఏమన్నారంటే "నీ మనసులోని సంతోషము నీవు ఒక సిస్టర్‌గా సేవకు సమర్పించుకొని దేవునికి, ప్రజలకు సేవ చేయటానికి సంతోషపడితే అదే దేవుని పిలుపు అను కోవాలి. నీ అంతర్గతంలో ఉప్పొంగుతున్న సంతోషమే దేవుడు నిన్ను నడిపించే దిక్సూచిగా అనుకోవాలి, కష్టాలపాలు చేసినా అదే నిజమైన పిలుపు అనుకోవాలి" అని చెప్పారు.

# సాక్ష్యము

**నా పేరు చంద్రకుమారి.** మాది నెల్లూరు జిల్లా కావలి పట్టణం. నా తండ్రిగారి పితరులు కమ్మ కులస్థులు. వారు వెంకటేశ్వరుడిని, రాముడిని ఎక్కువగా పూజించేవారు. మా పితరులు ఎంతో దైవభక్తి, ఆచారములు కలవారు. విగ్రహారాధనలో నేటివరకు కొనసాగుతూనే ఉన్నారు. మా తాతగారికి పిల్లలు పుట్టి చనిపోవుట వలన, చెన్నకేశవస్వామికి మ్రొక్కుబడి చేసుకున్నందువల్ల మా నాన్నగారు జన్మించి నప్పుడు చెన్నకేశవరావు అని పేరు పెట్టారు. చిన్నతనం నుండి నాన్నగారు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసేవారు. మా తల్లిగారి పేరు జయప్రద.

మా నాన్నగారికి మేము ముగ్గురు పిల్లలం పుట్టిన తర్వాత డబుల్ టైఫాయిడ్ జ్వరం వచ్చింది. అప్పుడు వ్యాధి బాధతో ఉన్నప్పుడు తాను పూజించిన దేవుళ్ళను ఎంతగానో మొక్కు పెట్టుకున్నా సహాయం దొరకలేదని పూజలు తాత్కాలికంగా మానివేశాడు. అదే సమయంలో పట్టణంలో కమ్యూనిస్టుల ప్రభావం ఎక్కువగా ఉంది. కొందరు స్నేహితులు ఆ పార్టీ సిద్ధాంతాలు నాన్నగారికి చెప్పటం వలన వారి మహాసభలకు వెళుతూ, పార్టీ సభలకు హాజరవుతూ దేవుడేలేడనే హేతు వాదిగా మారిపోయాడు. ఇంట్లో ఉన్న విగ్రహాలను బయటకు పారవేశాడు. 'మనకు కనిపించని దేవుడికి ప్రసాదాలు, పూజలు, పురస్కారాలా?' అంటూ – ధనం వృధా చేయటం కన్నా, మనకు కనిపించే పేదవారికి సహాయం చేయమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టమని మాకు చెప్పేవాడు. మమ్మును లెనిన్, స్టాలిన్‌గార్ల కమ్యూనిస్టు పుస్తకాలను చదవమనేవాడు. అయితే నాకు మాత్రం పూజలు చేయటం చాలా ఇష్టం. ఆ పూజలు కూడా మొక్కు బడిగా, ఆచారంగా కాకుండా నిష్టగాచేయడం ఇష్టంగా ఉండేది. నేను నాన్నగారిని అడిగి కొన్నిపూజల్ని తప్పకుండా ఇంట్లో చేసుకొనేవారము. అయితే పూజలు చేస్తున్నప్పుడు మా వెనుకనే నాన్నగారు కూర్చుని విగ్రహాల్ని ఎగతాళి చేసేవారు.

నా హైస్కూలు చదువు బిషప్ అజరయ్య అను క్రైస్తవ స్కూల్లో కొనసాగింది. నేను పదవ తరగతిలో ఉండగా వినాయకచవితి సందర్భంగా మేము ఎంతో ఉత్సాహంగా పుస్తకాలకు పూజలుచేసుకొని వాటి గురించి మాట్లాడు కుంటుండగా అక్కడ ఉన్న క్రైస్తవ విద్యార్థులు మా దేవుళ్ళ గురించి ఎగతాళిగా మాట్లాడారు. 'మట్టితో చేస్తారు, పూజలు చేస్తారు, నీళ్ళలో వేస్తారు ఇంకెక్కడి మీ దేవుడు?' అంటూ 'మీ దేవుళ్ళు వట్టి రాళ్ళు రప్పలే! ఉలకవు పలకవు. మా దేవుడు గొప్పవాడు మాట్లాడతా'డంటున్నప్పుడు నేను సహించలేకపోయాను. వీళ్ళ స్కూల్లో చదవబట్టే కదా అవమానించారు. కనుక ఇకనుండి ఈ స్కూల్లో జరిగే ప్రార్థనలు మనం చేయకూడదని నిశ్చయించుకున్నాను. నాకు స్కూల్లో ఎప్పుడూ మంచి మార్కులు వచ్చేవి. ప్రీపబ్లిక్‌లో కూడ స్కూల్లో మంచి ర్యాంక్ వచ్చింది. స్కూల్ యాజమాన్యం నా మీద మంచి అభిప్రాయం కలిగియుంది. పబ్లిక్ పరీక్షల సమయంలో వేరే క్రైస్తవ స్కూల్లో సెంటర్ పడింది. అక్కడ నన్స్ ఉండేవారు. వారు ఎంతో ప్రేమతో 'మీరు కష్టపడి చదివిన దానికి ఫలితం పొందుటకు యేసును ప్రార్థించండి. యేసు మంచిదేవుడు, మీకు తప్పక సహాయం చేస్తాడు' అని చెప్పేవారు. వారి మాటలను విని ప్రతి పరీక్షకు వారు చెప్పిన విధంగా ప్రార్థన చేసేదానిని. నా స్నేహితులు హేళన చేయటం వల్ల ఒకప్పుడు యేసును ద్వేషించాను. అదే యేసును గూర్చి ప్రేమగా చెప్పిన నన్స్ మాటలకు ప్రార్థించాను. పరీక్ష ఫలితాలు వచ్చాయి. పేపర్లో నా నెంబరెక్కడా కనబడలేదు. మంచి మార్కులతో పాస్ అవుతానని ఆశించిన మా స్కూల్ యాజమాన్యం, నేను ఫెయిల్ అయినందుకు ఆశ్చర్యపోయారు. నేను ఎంతో వేదనకు గురయ్యాను. అది నాకు ఎంతో అవమానంగా ఉంది. మార్కులు వచ్చాయి. అన్ని సబ్జెక్టులలో మంచి మార్కు లొచ్చాయి. ఒక్క సబ్జెక్టులో మాత్రం ఫెయిలయ్యాను. అదీ 'ఒకే ఒక్క మార్కు' తక్కువతో! ఎందుకిలా జరిగింది? నా దేవుళ్ళకు కాక వేరే

దేవునికి ప్రార్ధనచేయటం వల్లా? అయినా యేసు మంచి దేవుడైతే ఒక్క మార్కు కూడ సహాయం చేయలేకపోయాడా? అని బాధపడుతూ నా పొరపాటుకు పరిహారంగా రామకోటి రాయటం ప్రారంభించాను. కొందరు 'ఓం నమఃశివాయ అని వ్రాయి మంచిది' అని చెప్పగా రెండూ వ్రాయటం మొదలుపెట్టాను.

నా తల్లిదండ్రులు రీవాల్యుయేషన్‌కు అప్లయ్ చేశారు. ఆ సంవత్సరం క్రొత్తగా కంప్యూటర్ పద్ధతి అమల్లోకి రావటం వల్ల కొందరి అడిషనల్ పేపర్లు తారుమారు అవటం వల్ల, కొన్ని పొరపాట్లు జరిగాయి. కాబట్టి విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు ఐదు గ్రేస్ మార్కులు ఇస్తున్నాం. వెంటనే మీరు కాలేజిలో అన్ని గ్రూపులకు అర్హులని సమాధానం పంపారు. మా దేవుళ్ళు నన్ను క్షమించారు అని నమ్మి, ఇంకెన్నడూ జీవితంలో ఆ యేసుకు ప్రార్ధన చేయకూడదు, క్రైస్తవుల మాటలు వినకూడదని గట్టిగా తీర్మానించుకున్నాను. వారి మాటలు వింటే మనకు మేలుకన్నా కీడే జరుగుతుందని అనుకున్నాను.

కాలేజిలో చేరాను. అనుకోకుండా కాలేజి గేటు ప్రక్కనే ఆంజనేయస్వామి గుడి ఉంది. అది నా మంచికే అనుకున్నాను. ప్రతిరోజు స్నేహితులను తీసుకొని గుడిలో ప్రదక్షిణలు చేసి వచ్చేదాన్ని. ఇంటర్, డిగ్రీ ఫస్ట్‌క్లాసులో పాసయ్యాను. తరువాత షార్ట్‌హ్యాండ్ కూడా నేర్చుకున్నా. డిగ్రీ రిజల్ట్స్ వచ్చిన వెంటనే నాకు లేడీస్ పాలిటెక్నిక్ కాలేజిలో డిమానిస్ట్రేటర్‌గా ఉద్యోగం వచ్చింది. యం.కాం. ప్రైవేటుగా వ్రాస్తే లెక్చరర్ పోస్ట్ ఇస్తామన్నారు. ఆ కాలేజీలో నా సహ ఉద్యోగి బంధువుల నుండి మ్యారేజి ప్రపోజల్ వచ్చింది. నెలలోపే వివాహం నిశ్చయించారు. వివాహానికి కొద్దిరోజుల ముందు పెండ్లి కుమారుని తరపువారు క్రైస్తవ్యం తీసుకొని వున్నారు అనే విషయం నాకు తెలిసింది. వెంటనే మా తల్లిదండ్రులు పెండ్లికుమారుని తల్లి గారిని విచారింపగా 'మీకా భయం అక్కర్లేదు. మా అబ్బాయి చర్చికి వెళ్ళేదిలేదు, మారేది లేదు' అని హామీ ఇచ్చారు. అయితే ఇది విన్నప్పటి నుండి నాలో భయం మొదలైంది. ఆనాడు పరీక్షలలో ప్రార్థిస్తే బాధ, అవమానం పొందాను. వీళ్ళు ఆ యేసును అనుసరించే వారైతే నాకెన్ని బాధలుంటాయో అనే దిగులుతో ఆహారం సహించేదికాదు. పెండ్లి రోజు ఉదయానికి హై టెంపరేచర్ వచ్చింది. తర్వాత జ్వరం తగ్గిపోవటానికి ఆసుపత్రికి తీసుకెళ్ళి నీరసంగా ఉన్న నాకు సెలైన్ పెట్టి, ఇంజెక్షన్ ఇచ్చి ఇంటికి తీసుకొచ్చారు. సాయంత్రానికి నన్ను పెండ్లికి సిద్ధపరచారు.

మా మామగారు చంద్రభూషణంగారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసేవారు. ఆయన ప్రభువును విశ్వసించారట. మా అత్తగారు సరోజనమ్మగారు. వీరికి లేక లేక ఒక్క కుమారుడు జన్మించాడు. కుమారుడు జన్మించిన పది సంవత్సరాలకే మా మామగారు చనిపోయారట. నా వివాహనంతరం అత్తగారింట్లో అడుగుపెట్టినప్పుడు వారి ఇంట్లో ఏ విగ్రహాలు లేవు. కేవలం ఒక్క యేసు పటం మాత్రం ఉండేది. భర్త చనిపోయన తర్వాత మా అత్తగారు తన కుమారుని అతి గారాబంగా పెంచారు. ఆమె తన కుమారుడు ఏ విధంగా కష్టపడకూడదని ఏ పని చేయనిచ్చేవారు కాదు. కాలక్షేపానికి సాయంత్రం పూట ఆఫీసర్స్ క్లబ్‌లో గడపటానికి మెంబర్‌షిప్ తీసుకున్నారట. ఆ అలవాటునుబట్టి నేను మా అత్తగారింటికి వచ్చిన మొదటి రోజే ఆయన క్లబ్‌కి వెళ్ళారు. క్లబ్‌లో కార్డ్స్ ఆడుతుండేవాడు. మమ్మల్ని పట్టించుకునేవాడు కాదు. నాకు బాబు, పాప పుట్టారు. అయినా మా వారు ఏమీ పట్టించుకొనేవారు కాదు. దానివల్ల నేను ఎంతో బాధపడేదానిని. మా ఇంటి ప్రక్కన మా బంధువులు ఉన్నారు. వారిలో కొందరు 'నీవు క్రీస్తును నమ్ముకో' అనేవారు. ఎందుకు ఈ క్రైస్తవులు 'యేసును నమ్ముకో' అంటుంటారు. ఇతరులకు మంచి జరిగితే చెప్పవచ్చు. కాని ఇతరులు బాధపడేదానికా? అనుకొనే దానిని.

నా భర్త క్లబ్ మానేయాలని అందరి దేవుళ్ళకు మ్రొక్కేదానిని. 1996 సం॥లో ఒకరోజు అర్ధరాత్రి నాకొక కల వచ్చింది. ఆ కలలో ఆకాశం కటికచీకటిగా ఉంది. సిలువ ఆకారంలో వెలుగు కనబడింది. ఆ వెలుగు నుండి నాకో స్వరం వినబడింది. రెండే మాటలు వినబడ్డాయి. "నీవు నా దగ్గరకు రా, నేను నిన్ను రక్షిస్తాను". ఆ మాటలు వినబడగానే నేల మీద ఉన్న నేను నా చేయిపైకి (ఆకాశం

వైపు) ఎత్తాను. అప్పుడు ఆ వెలుగు నా వ్రేళ్ళను తాకింది. నేను పైకి వెళ్ళాను. ఎక్కడికి వెళ్ళానో నాకు తెలియదు. తిరిగి నేను యధాస్థానంలోకి వచ్చినప్పుడు నేను బిగ్గరగా 'దేవుడు నన్ను పట్టుకొన్నాడు, దేవుడు నన్ను పట్టుకొన్నాడు' అని గుండెలపై కొట్టుకొంటుండగా మెలకువ వచ్చింది. నిజంగా అంతా జరిగినట్లుగా ఉంది. నా శరీరం గడగడ వణకుతూనే ఉంది. భయంతో లైటు వేసుకున్నాను. రాత్రి 12 గంటలైంది. 'అదేంటి నాకు కనబడింది సిలువ గుర్తు – అంటే యేసు ఒక్కడే కదా! అందులో మాటలు విన బడ్డాయి. అదీగాక ఇతరులు కాదు, నేనే స్వయంగా దేవుడ్ని పట్టుకున్నాను' అంటున్నాను. ఆయన దేవుడైతే ఆ రోజు ఒక్కమార్కు కూడా సహాయం చేయలేకపోయాడు. ఆయన్ని నేను ఎప్పుడూ పూజించలేదే. ఆయన నాకెందుకు కన బడతాడు? ఆయన దేవుడా? దేవుడు మాట్లాడుతాడా? నేను ఇష్టపడి పూజించేవాళ్ళు కనబడాలి కాని, నేను ద్వేషించే యేసు సిలువ ఎందుకు కనబడింది. నేను ఎప్పుడూ తలచుకోలేదే? అలా రకరకాల ఆలోచనలతో ఆ రాత్రి నిద్రపట్టలేదు. చివరకు ఒక నిర్ణయానికి వచ్చాను. నిజంగా సిలువ అంటే యేసు కాబట్టి యేసు దేవుడైతే, ఆ మాటలు నిజంగా దేవుని మాటలైతే 'నీవు నా దగ్గరకు రా' అనేది నా పని. నేను చేస్తాను. 'నిన్ను రక్షిస్తాను' అనేది ఆయన చేయవలసిన పని. రక్షిస్తాను అంటే నాకున్న సమస్యలు పరిష్కరిస్తాడు. ఆయన దేవుడు అని నమ్ముతాను అనుకున్న తర్వాత ప్రశాంతంగా నిద్రవచ్చింది.

అయితే ఇది జరిగిన తరువాత ప్రతిరోజు మార్పు కొరకు ఎదురు చూసేదాన్ని. ఆయన క్లబ్ నుండి ఆలస్యంగా వస్తుండేవాడు. ఆ కల వచ్చిన ఏడెనిమిది నెలల తర్వాత ఒకరోజు మా వారికి క్లబ్‌లో కార్డ్సు ఆడుతుండగా గుండె దగ్గర మంట వచ్చింది. వెంటనే వచ్చి తనకు బాగాలేదని చెప్పారు. ఆ రోజు ఒక విషయం చెప్పారు. వాళ్ళ క్లబ్‌లో ఒక ఇంజనీరు కార్డ్స్ ఆడుతుండగా హార్టెటాక్‌తో మరణించాడని, అది తన కళ్ళముందే జరిగింది కనుక తనకు భయంగా ఉందని, వెంటనే డాక్టర్‌ని పిలువమని చెప్పారు. డాక్టర్ వచ్చి పరీక్షించి 'మీకు వచ్చింది కేవలం గ్యాస్ట్రిక్ ట్రబుల్ వల్ల మంట మాత్రమే!' అని చెప్పారు. అయినా తెల్లవారి అన్ని టెస్ట్‌లు చేశారు. అది గ్యాస్ట్రిక్ ట్రబులైనా ఆయనకు భయం పట్టుకుంది. ఆ ఆలోచనలవల్ల ఆయన త్వరగా ఇంటికి రావడం మొదలుపెట్టారు. క్రమంగా క్లబ్‌లో ఉండే సమయం తగ్గిపోతూ వచ్చింది. ఒకరోజు అసలు వెళ్ళకుండా ఉన్నారు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. నేను కారణం అడిగినప్పుడు తనకు కార్డ్స్ పట్టుకోగానే ఆ రోజు సంఘటన గుర్తుకొస్తుందని, అందువల్ల అక్కడ ఉండలేక పోతున్నానని, ఇకనుండి సిగరెట్లు, కార్డ్స్ ఆడటం పూర్తిగా మానివేస్తున్నాని చెప్పారు. ఆ రోజు నాకు ఎంతో సంతోషం కలిగింది. అయితే ఆయన క్లబ్‌కు వెళ్ళడం మానేస్తే నీవు దేవుడవని నమ్ముతాను అన్న నా మాటను నేను నిలబెట్టుకోలేదు. దేవుడైతే సత్యవంతుడు కాబట్టి ఇచ్చిన మాట నెరవేర్చాడు. కాని నేను మాట తప్పాను.


క్లబ్బుకి వెళ్ళటం మానేసిన తర్వాత మరణం గురించి అన్వేషణ ప్రారంభించారు నా భర్త. అనేకరకాల ఆలోచనలతో మనశ్శాంతి లేకుండా ఉండేవారు. అదేసమయంలో నా భర్త పినతండ్రి కుమారుడు మరణించాడు. ఆ రోజు మావారు ఆదరణ కూటమునకు వచ్చారు. అక్కడ పాస్టరుగారు ప్రసంగములో ఒక హెచ్చరికచేశారు. 'ప్రభువుని నమ్మనివారు దేవుని దగ్గరకు చేరరు' అని. 'ఈ చనిపోయిన వ్యక్తి ప్రభువును విశ్వసించలేదు కనుక దేవుని దగ్గరకు చేరుతాడని నేను చెప్పను. అతని గురించి ఏమీ చేయలేం. కాని, ఇక్కడున్న మీ అందరికి హెచ్చరిక చేస్తున్నాను. ప్రభువు ద్వారానే మీరు పరలోకం చేరగలరు. లేనిచో నరకం తప్పదు' అని హెచ్చరించారు. ఆ మాట ఎంతో శ్రద్ధతో ఆలకించిన మా వారు ప్రార్థనానంతరం పాస్టరుగారిని ప్రశ్నించారు. 'మంచిచేసిన వారు దేవుడి దగ్గరకు, పాపం చేసినవారు నరకానికి అని ఇలా చెప్పారేంటి?' అని. నా భర్త అడిగిన ప్రశ్నలకు సమాధానంగా పాస్టరుగారు 'మీ ఇంటి వద్ద సాయంకాలం చెప్తాను' అని అన్నారు. తర్వాత మా ఇంటికి రావడం మొదలుపెట్టారు. పాస్టరుగారు బైబిల్లోని అనేక విషయాలు చెప్పేవాడు. మావారు ఆయనకున్న అనేక సందేహాలు – మానవులను గురించి, మరణం గురించి,

తరువాత జీవితం గురించి అడిగినప్పుడు పాస్టరుగారు అన్నిటికీ సమాధానం చెప్పేవారు. గ్యాస్ట్రిక్ ట్రబుల్ వచ్చినప్పటి నుండి ఉన్న అశాంతి ఆయనను వీడి, ప్రభువు మాటలవల్ల నెమ్మది, ధైర్యం, మరణం గురించి ఆయనకు నిశ్చింత కలిగింది. అది విని పాస్టరుగారు చర్చికి రమ్మని మా వారిని ఆహ్వానించారు. అంతేకాదు, విగ్రహారాధన చేయకూడదని, సత్యమైన దేవుడొక్కడేనని, ఆయన ద్వారానే రక్షణ అని విన్నప్పుడు మా వారు చర్చికి వెళ్ళటానికి ఇష్టపడి ఆ రాత్రి బైబిల్‌ను కొనుక్కొని తెచ్చుకున్నారు.

మా వారు 'చర్చికి వెళ్తాను' అన్నప్పుడు నేను ఎంతో చింతించాను. 'మీరు వెళ్ళవద్దు, వెళ్తే మనకు మంచి జరగదు' అని బ్రతిమలాడాను. ఆయన వినలేదు. 'నిన్ను నేను చర్చికి రమ్మని చెప్పలేదు. నాకు నచ్చినది నేను ఆచరిస్తాను. నీకిష్టమైనది నువ్వు నమ్ముకొని ఉండు' అని చెప్పారు. ఆయనకు దర్శనంలో ప్రభువు మాట్లాడారు. ఆయనలో మార్పు వచ్చింది. యేసును ప్రేమించవలసిన నేను ఇంకా వ్యతిరేకిస్తున్నాను. మా వారిని చర్చికి వెళ్ళకుండా ఆపాలంటే నాకు ఒక్కటే మార్గం కనబడింది. అదేమిటంటే పాస్టరుగారు మా దేవుళ్ళ మీద అంతా చెడుగా, లోపాలు చెప్పటం వల్ల యేసు ఒక్కడే పరిశుద్ధుడని, పాపస్వభావం గలవారు పాపిని రక్షించలేరని చెప్పటం వల్లనే కదా ఇలా జరిగింది. వాళ్ళ దేవుడి గురించి నాకు తెలియదు కాబట్టి నేను మా వారు కొన్న బైబిల్లో యేసులో తప్పులు వెదకాలి అనుకొని, అందరు దేవుళ్ళు తప్పులు చేసేవారైన ప్పుడు యేసు అవసరం లేదని నిరూపించాలని, ఆ రాత్రి నుండి క్రొత్తనిబంధన అత్యంత పట్టుదలతో చదవాలని, ప్రతిరోజు తెల్లవారు జామున 2 గంటల నుండి 4 గంటల మధ్య లేచి, చదవటం ప్రారంభించాను.

అలా క్రొత్త నిబంధన చదవడం ప్రారంభించాను. మొదట్లో అలా లేచి నిద్రమానుకొని ఇష్టంలేని పుస్తకం చదవాలంటే ఎంతో విసుకుగా వుండేది. కాని, ఇది జీవితానికి పరీక్ష కాబట్టి ఎంతో జాగ్రత్తగా చదవటం ప్రారంభించాను. చదువుతున్నప్పుడు యేసును గురించి పాస్టరుగారు చెప్పినట్లే అనిపించేది. బైబిల్లో ఏమి చదివినా ఆ మాటల సారాంశము నాకు తెలిసిన దేవుళ్ళకు పోల్చుకునే దాన్ని. పగలు పనిచేస్తున్నప్పుడు కూడా ఇదే ఆలోచన. పాస్టరుగారు చెప్పినదంతా నిజమని అర్థమవుతుంది. అయినా నేను నా హిందూ ధర్మాన్ని విడువకూడదని, నా భర్తనే మా హిందూధర్మంలో ఉండేటట్లు చేయటానికే కదా నేను ఈ పుస్తకం చదువుతుందని, నా పట్టు సడలకుండా ఉండాలని నిశ్చయించుకున్నాను. ఈస్టర్ పండుగప్పుడు మా వారు బాప్తీస్మం తీసుకున్నారు. కొద్దికొద్దిగా యేసును అర్థం చేసుకుంటున్న నేను అభ్యంతర పెట్టలేదు. నాలోని మార్పును గమనించిన పాస్టరుగారు నన్ను కూడ బాప్తీస్మం తీసుకొమ్మని అడిగారు. కానీ, నాకింకా సందేహాలున్నాయి అని చెప్పాను. యేసును గురించి తెలుసుకుంటున్న కొలదీ నా హృదయంలో ఆత్మీయపోరాటం జరుగుతోంది. బైబిల్లో దేవుడు ఎంతో ప్రేమగలవాడని, అందువల్లే పాపులకొరకు తన ప్రాణం పెట్టాడని తెలిసింది. "నేను పాపులను పిలువ వచ్చితిని గానీ నీతిమంతులను పిలువ రాలేదు గనుక కనికరమునే కోరుచున్నాను గానీ బలిని కోరను" అన్నాడు. మరి మా గ్రంధాలలో నేను ప్రతి యుగాంతాన ఒక్కొక్క అవతారమెత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేస్తానని వ్రాయబడి ఉంది. చెడ్డవారిని సంహరించి,భూమి భారము తొలగిస్తానని చెప్తుంది. యేసయ్య మాత్రం 'ఆరోగ్యవంతులకు వైద్యుడు అవసరం లేదు గానీ రోగులకే అవసరం కాబట్టి పాపులకే క్షమాపణ అవసరం కాబట్టి తనంతట తానే పాపపరిహారార్ధ బలిగా సిలువ ఎక్కుతున్నాను' అని చెప్పాడు. "పాపపరిహా రార్ధో రక్తప్రోక్షణం అవసరం తదే రక్తం పరమాత్మానే దాన బలియాగం" అని హిందూ ధర్మశాస్త్రాలు చెప్తుండగా, యేసు తప్ప బలియై రక్తం కార్చి, చనిపోయి, తిరిగి లేచిన వారెవ్వరూ లేరని గ్రహించాను. యేసు సత్యమైన దేవుడని గ్రహించాను. నా జీవితంలో నాతో ఏమి చెప్పాడో అలాగే రక్షించాడు. ఈ రోజున నాకు తెలియని 'ఆత్మ రక్షణ' కూడ బయలు పరచాడు. క్షమించే దేవుడు 'యేసు' అని గ్రహించాను. తనను సిలువలో అవమానించి, దూషించి, ఉమ్మివేసి, కొరడాలతో కొట్టిన వారిని సహితం క్షమించి వారి కొరకు ప్రార్థించాడు. అంటే పాపిని శిక్షింపక రక్షిస్తున్నాడని, ఎంతో ద్వేషించే నన్ను ఎంతో ప్రేమించి, నా ప్రవర్తనకు విసుగక

**...మిగతా 11వ పేజీలో**



# మదర్ తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

మదర్ తెరీసా జీవితంలో యేసుప్రభువు ప్రణాళిక ఏమైయున్నదో పరిశీద్దాం. మదర్ తెరీసా మాటల్లో "I am a pencil in God's hand. God writes through us, and however imperfect we may be, he writes beautifully" ప్రతి మానవుని పట్ల దేవునికున్న మహోన్నతమైన ప్రణాళిక ఎంతో గొప్పది మరియు మన ఊహకందనిది. జగత్తు పునాది వేయబడక మునుపే దేవుని ప్రేమచేత మనలను క్రీస్తులో ఏర్పరచుకొనెను. తల్లి గర్భము నుండి బయలు పడకమునుపే మదర్ తెరీసాను ప్రతిష్ఠించి గొప్ప సేవకు రాలుగా యేసుప్రభువు ప్రేమను లోకములో వ్యాప్తి చేయు మంచి సాధనంగా నియమించెను.

మదర్ తెరీసా యుగొస్లావియాలోని స్కోపియె అనే ఊరిలో ఆగష్టు 26, 1910న జన్మించినది. మదర్ తెరీసా అసలు పేరు ఆగ్నెస్ గోన్‌షా బోయావు (Agnes Gonxha Bojaxhin). ఆగ్నెస్ తండ్రి నికోలస్ బొయావు. ఆయన ఇటలీ దేశస్థుడైన మోర్టన్‌తో కలసి వ్యాపారం చేసేవాడు. ఈజిప్టు, ఇటలీల నుండి ఆహార పదార్థములు, బట్టలు, లెదర్‌గూడ్స్ అమ్మడం, కొనడం చేసేవారు. నికోలస్ దయార్ధ హృదయుడు. ఆయన తన స్నేహితులందరిలో ప్రముఖుడు. ఆయన ఇల్లు ఎప్పుడూ అతిధులతో కళకళలాడుతూ వుండేది. ఆగ్నెస్ తల్లి ద్రాణాఫిలి బెర్నాయ్. కఠినమైన క్రమశిక్షణాపరురాలు మరియు అమిత ప్రేమామయురాలు. ఆగ్నెస్ అక్క అగాతా. 8 సం॥లు పెద్దది. అన్న లాజర్, 3 సం॥లు పెద్దవాడు. వీరందరూ ఒక గొప్ప విలాసవంతమైన ఇంటిలో నివసించేవారు. ఆగ్నెస్ కుటుంబం క్రైస్తవ మతంలోని కథోలిక్ సంఘానికి చెందిన వారు.

ఈ లోకంలో ఎవరైనా సరే ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చదిద్దబడాలంటే అందుకు అనువైన పరిస్థితులు మూడు. మొదటిది తల్లి పెంపకం, రెండవది తండ్రి మాదిరి, మూడవది ఉపాధ్యాయ ఉద్బోధ. ఈ మూడు ఎవరి జీవితంలో సమపాళ్ళలో సమ్మేళనమవుతాయో వాని వ్యక్తిత్వం ఉన్నత శిఖరాలను చేరుకుని తనకు మాత్రమే కాక తానున్న సమాజానికి ప్రయోజనకరమవుతుంది. ఆగ్నెస్ తల్లి మతనిష్ఠ కలిగిన క్రైస్తవురాలు. పిల్లలకు ప్రతిరోజు బైబిలు వాక్యాలు చెప్పి ప్రార్థనలో నడిపించేది. క్రమశిక్షణ బోధించేవారు. ఆమె ఎక్కువ సమయం పేదలకు సేవ చేయుటలో గడిపేది. ఆమె క్రమం తప్పకుండా పేదలను దర్శించి వారికి ఆహారము, డబ్బు సహాయం చేస్తుండేవారు. ఈ సమయాల్లో ఆగ్నెస్ తల్లితో వెళ్తుండేది. చిన్నతనం నుండే పేదలపట్ల ఆమెకు ప్రేమ వుండేది. మదర్ తెరీసా తన బాల్యములో తల్లి దగ్గర నేర్చుకున్న విషయాలను చెబుతూ, వారికి దేవుని ప్రేమించటం, పొరుగువారిని ప్రేమించడం అనే విషయాలు తమ తల్లివద్ద నేర్చుకున్నట్లు చెప్పారు. ఆగ్నెస్ వినయ విధేయతలలో, పరిశుభ్రతను పాటిస్తూ ఇతరులకు సహాయకారిగా వుండేది. తల్లితోపాటు చర్చికి వెళ్ళి ఇద్దరు కలసి ప్రార్థన చేస్తుండేవారు. ఆగ్నెస్ తండ్రి వ్యాపారరిత్యా దూరప్రాంతాలకు వెళ్ళి వస్తుండే వాడు. తల్లిదండ్రులిరువురు ఒకరినొకరు బహుగా ప్రేమతో నుండెడివారు. బిడ్డలను అమితంగా ప్రేమించేవారు. చిన్న కుమార్తె అయిన ఆగ్నెస్ అనారోగ్యంగా, సన్నగా ఉండటం తండ్రిని బాధించేది. ముగ్గురు పిల్లలకు ఆ తండ్రి చెప్పేదేమంటే మీరు బయట ప్రపంచంలో తిరిగేటప్పుడు మీరు ఎవరిపిల్లలో మరిచిపోవద్దు. మన కుటుంబ గౌరవాన్ని భంగపరచేలా ఉండకూడదని బోధించేవాడు. ఇలాంటి వాతావరణంలో ఆగ్నెస్ పెరిగింది. ఆగ్నెస్ 8 సం॥రాల వయసులో హఠాత్తుగా

తండ్రి మరణావస్థలో వుండగా ఆగ్నెస్ తల్లి ఆగ్నెస్‌ని తొందరగావెళ్లి ఫాదర్‌ని పిలుచుకురమ్మని పంపింది. ఆ చిన్నప్రాయంలో ఆగ్నెస్ చర్చీ వరకు పరుగుతీసింది. అక్కడ ఫాదర్ లేడు. త్వరలో రైల్వేస్టేషన్‌లో దిగుతారని తెలుసుకుని అక్కడకు పరుగెత్తింది. అక్కడ చర్చీ ఫాదర్‌గారు కనిపించలేదు గాని, వేరే ఫాదర్ కనిపిస్తే ఏ మాత్రం సంశయించకుండా ఆయన్ని ప్రాధేయపడి చనిపోతున్న తన తండ్రి వద్దకు తీసు కొచ్చింది. కీర్తన 51వ అధ్యాయం చదివి, ప్రార్థన చేసిన తరువాత నికోలస్ బొయావు చనిపోయాడు. అప్పుడు ఆయనకు 45వ సం॥ల వయస్సు. ఆ రోజు పట్టణంలోని దుకాణాలన్నీ మూసి వేసి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయన అంత్యక్రియలు జరిగించారు. ఆయన గురించి తన తల్లి, మరెందరో మంచి విషయాలు చెబుతుంటే ఆగ్నెస్ హృదయంలో తన తండ్రి యింత మంచివాడని హృదయంలో సంతోషించేది. తండ్రితో ఉన్నవారు, తల్లి బంధువులు ఆ కుటుంబాన్ని మోసపరచి వారికేమీలేనివారిని చేశారు. ఆ పరిస్థితుల్లో ఆగ్నెస్ తల్లి ఏమాత్రం అధైర్యపడకుండా దేవునిపై భారముంచి ముగ్గురు పిల్లల్ని సంరక్షించే బాధ్యతను స్వీకరించారు. బట్టలు, తివాచీల వ్యాపారాన్ని మొదలుపెట్టి ముందుకు సాగిపోతూ తన ముగ్గురు పిల్లలకు ఏ లోటూ కలుగకుండా పెంచింది. ఆగ్నెస్ తండ్రి చనిపోయిన తరువాత అక్కచెల్లెండ్రు ఎక్కువగా చర్చీలో గడుపుతూ చర్చీ కార్యక్రమాల్లో ఉండేవారు. ఆగ్నెస్ 12 సం॥ల వయసులో తాను మఠకన్యగా వుండి తన జీవితాన్ని దేవునిసేవకు అంకితం చేయాలనే ఆశను వెలిబుచ్చినప్పుడు తల్లి అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే చిన్నతనం కదా అనుకుంది. యేసుక్రీస్తు సలిపిన సిలువయాగంలోకి సాత్వికం, సేవ, సమత, సుహృద్భావం ఆగ్నెస్‌కు ఎంతో ఇష్టమైన ప్రతిబింబాలు. వాటితోనే తన జీవిత భవిష్యత్తుకు పునాదులు వేసుకుంది.

ఆగ్నెస్ 14 సం॥ల వయసులో చర్చి ప్రీస్ట్‌గా వున్న ఫాదర్ జద్రియా స్థానంలో మరో జసూట్ ఫాదర్ జంబ్రకోవిచ్ క్రొత్తగా ప్రీస్ట్‌గా చేరినారు. క్రొత్తగా వచ్చినవారు కొన్ని క్రొత్త విషయాలు అమలుచేయటం పరిపాటి. బాలురకు, బాలికలకు అనేకమైన కార్యక్రమాలు మొదలుపెట్టారు. బాలికలకు సొడాలిటి అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఫాదర్ జంబ్రికోవిచ్ బాలికలతో సెయింట్ ఇగ్నిషియస్ లయోలగారు స్థాపించిన "సొసైటీ ఆఫ్ జీసస్" గురించి, వారి సేవా కార్యక్రమాలను గూర్చి బోధించారు. సెయింట్ ఇగ్నిషియస్ లయోలగారి కాలంలోనే మరోక జసూట్ ఫాదరైన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ జేవియర్‌గారు ఇండియాలో చేసిన సేవ ఆగ్నెస్‌ను ఎంతో ఉత్తేజపరచింది. సెయింట్ ఇగ్నిషియల్ లయోలగారి మాటల్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని సొడాలిటిలో వున్న బాలికలకు చెప్పారు. "ఇంతవరకు క్రీస్తు కొరకు ఏమి చేశాను? ఇప్పుడు క్రీస్తు కొరకు ఏమి చేస్తున్నాను? ఇకముందు క్రీస్తు కొరకు ఏమి చేయాలనుకుంటున్నాను?" ఈ మాటల్ని ఆగ్నెస్ తన జీవితమంతా హృదయంలో పదిలపరచుకొని, గుర్తుచేసు కుంటూ ఆవిధంగా చేసేవారు. ఫాదర్ జంబ్రకోవిచ్ గారికి మిషనరీ సేవ అంటే ఎంతో ఇష్టం. ఆయన ద్వారానే ఆగ్నెస్ హృదయంలో సేవా విత్తనాలు నాటబడ్డాయి.

ఆ రోజుల్లో యుగొస్లోవియా దేశానికి చెందిన జెసూట్ మిషనరీలు బెంగాల్, గంగా డెల్టా ప్రాంతాలలో సేవచేస్తూ ఉండేవారు. వారిలో అంథోని అనే మిషనరీ డార్జిలింగ్ ప్రాంతమందు సెయింట్ మేరి వేదాంత కళాశాలలో విద్య నభ్యసించేవారు. ఇండియాలో జరిగే సేవ గురించి తరచుగా యుగొస్లావియా మిషనరీలకు, మిషనరీ సంస్థలకు ఉత్తరాలు వ్రాస్తూ వుండేవారు. బెంగాలులో జరిగే సేవా వివరాలను అందించే ఆ లేఖల్ని ఆగ్నెస్ అత్యంత ఆసక్తితో చదివేది. ఆ లేఖల ద్వారా జెస్యూట్ మిషనరీలు చేస్తున్న స్వచ్ఛంధ సేవలోని విశిష్టతను ఆకలింపు చేసుకుంది. ఒక్కొక్క లేఖ ఒక్కొక్క పాఠాన్ని నేర్పింది. భారతదేశాన్ని సందర్శించి, సేవ చేయాలని మనసులో నిర్ణయించుకుంది. ఒకరోజు జెస్యూట్ మిషనరీ ఇండియా నుండి వచ్చి ఆగ్నెస్ వెళ్ళే చర్చీలో అక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించినపుడు ఆమె ఎంతో సంతోషించింది. మిషనరీలు చేస్తున్న సేవ వివరాల్ని అడిగి తెలుసుకుంది. ఆ సమయంలో తన తల్లితో తన నిర్ణయాన్ని చెప్పినప్పుడు తన తల్లి ప్రోత్సహిస్తూ ఈ విధంగా చెప్పింది. "నీవు ఏమైనా మొదలు పెడితే, హృదయ

**...మిగతా 11వ పేజిలో**

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - మోషే

పిల్లలూ బాగున్నారా? సెలవులు అన్నీ ముగించుకొని మళ్ళీ స్కూల్‌కి వెళ్తున్నారా? ఇంకా రెండు నెలల్లో ఎగ్జామ్స్ వస్తున్నాయి కదా! మరి బాగా చదువుకుంటున్నారా? మీరు ఎంత బిజీగా ఉన్నా, బైబిలు చదువుకోవడం, ప్రార్థన చేసుకోవడం మర్చిపోవద్దు. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు, తెలివికి మూలము అని సామెతలు గ్రంథంలో ఉంది. సరే, మరి మనం కథలోకి వెళ్దాము.

ఇశ్రాయేలీయులు అడవి వైపుగా బయల్దేరి దేవుడు చెప్పినట్టుగా సముద్రపు ప్రాంతమునకు వచ్చారు అయితే ఐగుప్తులో ఉన్న ఫరో తన నిర్ణయం మార్చుకొని ఎలాగైనా ఇశ్రాయేలీయులను పట్టుకొని వాళ్ళని మరల బానిసలుగా చేయాలని తన సైన్యముతో రథములతో దేవుని జనాంగాన్ని తరుముకుంటు రాగా అది చూచి ఇశ్రాయేలీయులు భయపడి మోషేతో ఇప్పుడెలా? ముందు ఎఱ్ఱసముద్రమున్నది, వెనుక వైపు ఫరో సైన్యమున్నది, ఎటూ తప్పించుకోడానికి దారి లేదు అన్నారు. అప్పుడు మోషే దేవుడిచ్చు రక్షణను నిలబడి చూడండి అని తన కఱ్ఱను సముద్రం వైపు చాపగా దేవుడు పెద్ద గాలిని విసిరేలా చేసి సముద్రపు నీళ్ళని రెండు పాయలుగా చేసి వాటి మధ్య ఆరిన నేలను చూపించగా ఇశ్రాయేలీయులు ఆరిన నేలపై నడిచి ఎఱ్ఱసముద్రాన్ని దాటి షూరు అరణ్యంలోకి చేరే వరకు దేవుడు సముద్రపు నీటిని రెండు వైపులా గోడలా నిలబెట్టాడు. ఎంత ఆశ్చర్యమో కదా! దేవుడు తన బిడ్డల కోసం సముద్రాన్ని పాయలుగా చేసాడు. అటువంటి గొప్ప దేవుడు మన దేవుడు. ఇశ్రాయేలీయులు సముద్రాన్ని దాటేంత వరకు ఫరో సైన్యం రాకుండా దేవుడు ఆపాడు. ఇశ్రాయేలీయులు సముద్రాన్ని దాటగానే ఫరో సైన్యం వారిని పట్టుకోడానికి ప్రయత్నించగా దేవుడు పాయలుగా ఉన్న సముద్రాన్ని కలిపి ఫరో సైన్యాన్ని ముంచివేసి ఇశ్రాయేలీయుల్ని కాపాడాడు. ఇశ్రాయేలీయులు షూరు అరణ్యంలో మూడు రోజులు నడిచాక వాళ్ళకి త్రాగడానికి నీళ్ళు దొరకలేదు. అరణ్యంలో నీళ్ళు ఉన్నా అవి చేదుగా ఉండడంతో ఆ నీరు త్రాగలేక మోషేతో చెప్పినపుడు మోషే దేవుడు చూపించిన ఒక మొక్కను ఆ నీటిలో వేసి ఆ నీటిని మధురంగా మార్చి నీటి కొరత తీర్చాడు. తరువాత వాళ్ళు అక్కడ నుండి 12 నీటి బుగ్గలు. 70 ఈత చెట్లు ఉన్న ఏలీము అనే ప్రదేశానికి వచ్చారు. అక్కడ నుండి దేవుడు మోషేతో మాట్లాడిన సీనాయి కొండవైపుగా బయలుదేరి సీను అరణ్యంలోకి వచ్చారు. అక్కడ వారు దేవుడ్ని దేవుడు తమ కొరకు చేసిన అద్భుతాలను మర్చిపోయి, ఇక్కడ కంటే ఐగుప్తులోనే బాగుంది, అక్కడ మాంసం తృప్తిగా తినే వాళ్ళం అని సణుగుకొనగా దేవుడు వారి సణుగులు విని ఆకాశము నుండి మన్నాను కురిపించాడు. ఇశ్రాయేలీయులకు ఏ రోజుకు ఆ రోజు మన్నాని దేవుడు కురిపించాడు. అలా దేవుడు ప్రతీసారీ ఇశ్రాయేలీయులకు తనను తాను తెలియపరుచుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నడిపించాడు. తరువాత ఇశ్రాయేలీయులు సీను అరణ్యము నుండి బయల్దేరి రెఫీదీము అనే ప్రదేశానికి వచ్చినపుడు నీళ్ళు లేక ఇబ్బంది పడి మరోమారు దేవుని శక్తిని నమ్మక మోషేతో గొడవపడగా దేవుడు హోరేబులో నేను చూపిన బండను



కఱ్ఱతో కొట్టమనగా మోషే ఆ ప్రకారమే చేయగా బండ నుండి ఇశ్రాయేలీయుల కొరకు నీరు వచ్చెను. దేవుడు ఇలాంటి ఎన్నో అద్భుతాలు వారి మధ్యన చేశాడు కానీ వారు దేవున్ని సరిగా తెలుసికోలేదు.

ఇశ్రాయేలీయులు సీనాయి కొండకి చేరాక దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులందరు పరిశుద్ధంగా వుండమని చెప్పి మోషేని కొండ ఎక్కి రమ్మని చెప్తాడు. మోషే కొండ ఎక్కగా దేవుడు అగ్నితో ఆ కొండ మీదకు దిగి రాగా ఆ కొండంతా పొగ కమ్మింది. అంతేకాక దేవుని ప్రభావానికి కొండ కదిలిపోయింది. అటువంటి దేవుడు మోషేతో ఆ కొండ పైన మాట్లాడి ఇశ్రాయేలీయుల జనాంగం ఎలా వుండాలి, ఏమేమి చేయాలి ఏమి చేయకూడదు అనే వాటి గురించిన అన్ని విషయాలు చెప్పాడు. వాటిలో అతి ముఖ్యమైన పది ఆజ్ఞలను దేవుడు తన చేతితో రాతి పలకల మీద రాసి మోషేకి ఇచ్చాడు. ఆ పది ఆజ్ఞలు ఏంటంటే

1. నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు.
2. విగ్రహారాధన చేయకూడదు.
3. నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్ధముగా ఉచ్ఛరింపకూడదు.
4. విశ్రాంతి దినమును తప్పక ఆచరించవలెను.
5. నీ తల్లిని తండ్రిని సన్మానింపవలెను.
6. నరహత్య చేయకూడదు.
7. వ్యభిచరించకూడదు.
8. దొంగిలకూడదు.
9. నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.
10. నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు.

మోషే దేవుడిచ్చిన రాతి పలకలను తీసుకొని కొండ దిగే సమాయానికి కొండ దిగువన ఉన్న ఇశ్రాయేలు ప్రజలు దేవునితో మాట్లాడటానికి వెళ్ళిన మోషే తిరిగి వస్తాడో లేదో కాబట్టి ఒక విగ్రహాన్ని చేసుకొని దాన్నే దేవునిగా ఆరాధించడం మొదలుపెట్టారు. దాంతో మోషేకు కోపం వచ్చి దేవుడు చేవ్రాత ఉన్న రాతి పలకలను పడవేసాడు. అంతేకాక వాళ్ళు తయారుచేసుకున్న విగ్రహాన్ని కాల్చి ఆ బూడిదను వాళ్ళచేత తాగించాడు. అంతేకాక దేవుని వైపు ఉన్న వారిని లేని వారిని వేరు చేయగా, దేవుని ఉగ్రత వలన దాదాపుగా 3,000 మంది చనిపోయారు.

తరువాత మరల మోషే దేవునికి ప్రార్థించగా దేవుడు పది ఆజ్ఞలు కలిగిన మరొక రెండు రాతి పలకలను ఇచ్చాడు. అంతేకాక దేవుడు మోషేతో చెప్పిన ప్రకారము మోషే దేవుని మందసాన్ని, ప్రత్యక్ష్యపు గుడారమును చేయించాడు. అంతేకాక దేవుడిచ్చిన జ్ఞానముతో ధర్మశాస్త్రమును రాశాడు. బైబిల్‌లోని మొదటి ఐదు గ్రంధాలను కూడ రాశాడు. మోషే దేవుని ప్రజలకు అనేక సంవత్సరములు నాయకత్వం వహించి వారిని దేవుడు వాగ్దానం చేసిన కనాను దేశం వైపుగా నడిపించాడు. అయితే దేవుడైన యెహోవా మోషేను కనాను దేశమును దూరము నుండి చూపించాడు తప్ప దానిలోనికి వెళ్ళడానికి అనుమతించలేదు. మోషే నూటఇరువది సంవత్సరముల వయస్సులో మోయాబు దేశములో మరణించాడు. అతని కొరకు ఇశ్రాయేలీయులు ముప్పై రోజులు దుఃఖదినములు జరిపారు. మోషే చనిపోయాక దేవుడు ఇశ్రాయేలీయుల్ని నడిపించడానికి నూను కుమారుడైన యెహోషువాను ఎన్నుకున్నాడు. మోషే నాయకత్వంలో యెహోషువ దేవున్ని మనస్పూర్తిగా అనుసరించాడని దేవుని ద్వారా మంచి సాక్ష్యము పొందినవాడు. ఈ యెహోషువాను గురించి వచ్చే సంచికలో తెలుసుకుందాం.


## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

**మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.**

# యౌవ్వనస్థుల యెడల దేవుని ప్రేమ

ఒక తల్లి కుమారునికి బైబిల్ ఇచ్చి నీవు ఎక్కడకు వెళ్ళినా ఈ బైబిల్ నీ దగ్గర ఉంచుకో అన్నదట. ఆ కుమారుడు ఎక్కడకు వెళ్ళినా బైబిల్ జేబులో పెట్టుకొని వెళ్ళేవాడట. అతడు సైనికుడు ఒకసారి యుద్ధం ఘోరంగా జరుగుతుందట చాలా మంది సైనికులు కూలిపోతున్నారు. ఈ యువకుడు కూడా పడి ఉన్నాడట. అప్పుడు అతని దగ్గరకు వెళ్ళి చూస్తే అతని జేబులో నుండి ఒక గుండు దూసుకెళ్ళి బైబిల్లో కీర్తనలు 91:7 దగ్గరకు వెళ్ళి ఆగిపోయిందట. అక్కడ బైబిల్ తెరచి చూస్తే, నీ ప్రక్కన వేయిమంది పడినను, నీ కుడిప్రక్క పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు అని ఉన్నదట. ఎంత ఆశ్చర్యం? బైబిల్ అతనిని రక్షించింది. దేవునికి స్తోత్రములు.

ఆ యువకుడు తన తల్లి చెప్పిన మాటకు విధేయత చూపి, బైబిల్‌ను ప్రేమించి తన దగ్గర ఉంచుకొన్నందు వలననే బ్రతికాడు. మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము (కీర్తనలు 68 :20)

1. ప్రభువైన యెహోవా నా రక్షణదుర్గము, యుద్ధ దినమున నీవు నాతలను కాయుదువు (కీర్తనలు 140:7)

2. నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రతికింపుము. (కీర్తనలు119:25)

3. నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదేనాకు నెమ్మది కలిగించు చున్నది. (కీర్తనలు 119:50) పై మూడు వాక్యభాగములు ఆ యువకుని పట్ల నెరవేరెను.

ప్రియమైన తల్లులారా! పైన చెప్పబడిన ఆ తల్లి తన కుమారునికి బైబిలును ఇచ్చి అతని ప్రాణమును, మరణము నుండి రక్షించినది. మనము మన బిడ్డలకు ఏమి ఇస్తున్నాము? వారి పుట్టినరోజుకు విలువైన బంగారు, వెండి వస్తువులను బహుమతిగా ఇస్తున్నాము. కాని (కీర్తనలు 119:72; యోబు 22:25) వాటికంటే ఎంతో విలువైన బైబిల్‌ను ఎప్పుడైనా ఇచ్చామా? ఇప్పటి నుండియైనా మన బిడ్డలకు బైబిల్‌ను బహుమతిగా ఇస్తూ క్రీస్తును వారి హృదయంలో చేర్చుకొని వాక్యానుసారంగా జీవించమని, వారికి ఉపదేశించాలని హృదయ పూర్వకముగా కోరుచున్నాను. యూదులు వారి బిడ్డలకు 12సంవత్సరాలు వచ్చేలోపే మోషే వ్రాసిన ధర్మశాస్త్రము (ఆదికాండము నుండి ద్వితీయోపదేశకాండము వరకు) తప్పక అందరి చేత కంఠత చేయించేవారట. మరి ప్రస్తుతం మన 12 సం॥ బిడ్డలు కనీసం 10 ఆజ్ఞలు (నిర్గమకాండము 20:3 -17) బైబిల్లోని 66 గ్రంధాలు (ఆదికాండము నుండి ప్రకటన వరకు) వరుసగా కంఠత చెప్పగలరా? ఇప్పటి నుండియైనా కంఠత చేయించుటకు తీర్మానించుకుందాం.

యోహాను 1:1 ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడైయుండెను.

యోహాను 1:12 ఆ వాక్యమే క్రీస్తు. వాక్యమును ప్రేమించి హృదయంలో ఉంచుకున్నట్లైన, క్రీస్తును ప్రేమించి హృదయంలో ఉంచుకున్నట్లే అని గమనించవలయును.

ప్రియమైన యౌవన బిడ్డలారా! ప్రభువు మీయందు ఎంతో ప్రేమ గలిగి మీకొరకు బైబిల్‌లో ఎన్నో వాక్యభాగాలు పరిశుద్ధాత్మ ద్వారా వ్రాయించెను. వాటిని గమనించి చూడగలము. వాటిని చదివి, వాటి ప్రకారం జీవించుటకు తీర్మానించు కొనండి. సామెతలు 24:22-నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశము అంగీకరించుము. (పైన మనము చదివిన యువకునివలె తల్లి ఉపదేశము కూడా అంగీకరించుము.)

**(సశేషం)**

**మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండ వచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములు మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.**

**దేవుడు వెర్రితనముగా భావించే ఈ లోకజ్ఞానం సంపాదించడానికి మనం ఎంతో కష్టపడతాము, ఎంతో డబ్బు ఖర్చు చేస్తాము. మరి మనకి దేవుని జ్ఞానం అవసరం లేదా?**



**S.M.S.**



ఆదికాండము నుండి ప్రకటన వరకు
ప్రతిరోజూ 1 పుస్తకం నుండి 1 ప్రశ్న
బైబిలు చదివి జవాబు పంపవచ్చును

**బైబిల్ క్విజ్‌లో పాల్గొనండి**

**రూ. 1500/-లు విలువగల బైబిల్ గెలుచుకోండి**

**రిజిస్టర్ చేసుకోడానికి :**

<BQ> అని <మీ పేరు, అడ్రసు, మొబైల్ నంబరు> 9493952069 కి SMS చెయ్యండి.

లేదా biblequiz@blm.org.in ఈ మెయిల్ చెయ్యండి

**www.onlinetelugubible.net**

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబంధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్థ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ. 5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.


ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

## ఈ నెల ప్రశ్న - మార్చి-2018

**యెహోవా మందిరము లోపల రాళ్ళు రువ్వి చంపినదెవరిని?** (2దినవృత్తాంతములు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేది లోపు **ఈ నెల ప్రశ్న (మార్చి) జవాబు:** అని టైపు చేసి మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**ఫిబ్రవరి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : లహ్మీ (1దినవృత్తాంతములు 20:5)

1) శ్రీ కె.రవికుమార్, హైదరాబాద్.
2) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
3) శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా
4) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
5) కుమారి సి.షెఫెల,దొనకొండ, ప్రకాశం జిల్లా
6) శ్రీమతి కె.వీరమ్మ, గోగులమూడి, గుంటురు జిల్లా
7) శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్
8) శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, వీరులపాడు(మం),కృష్ణాజిల్లా
9) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు, ప్రకాశం జిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాదు**

**బైబిల్ క్విజ్-37 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **శ్రీ యం. అనిల్ కుమార్,** కొత్తగూడెం, భద్రాచలం
3) **శ్రీ టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం),తూ.గో.జిల్లా
4) **శ్రీమతి నిర్మలకుమారి,** బలబద్రాపురం, తూ.గో. జిల్లా
5) **శ్రీ యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం),కృష్ణాజిల్లా
6) **శ్రీ కె.వి.వి.రమణ,** ఎర్రంపాలెం, తూ.గో.జిల్లా
7) **శ్రీ పి. బుల్లిరెడ్డి,** పెద్దాపురం, తూ.గో.జిల్లా
8) **శ్రీమతి కె. వీరమ్మ,** గోగులమూడి, గుంటూరు జిల్లా
9) **శ్రీమతి గ్రేస్‌మంజుల,** బెంగుళూరు
10) **శ్రీ సి. లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
11) **శ్రీమతి సిహెచ్. సుభాషిణి,** గుడివాడ, కృష్ణా జిల్లా
12) **శ్రీమతి ఉషాకిరణ్,** విజయవాడ, కృష్ణా జిల్లా
13) **కుమారి సి.షెఫెల**,దొనకొండ, ప్రకాశం జిల్లా
14) **శ్రీ జె.జయరాములు,** కాకినాడ, తూ.గో.జిల్లా
15) **శ్రీమతి కె. మేరి బ్యూలా,** చింతలపూడి, తూ.గో జిల్లా
16) **శ్రీ కె. ప్రసాద్,** కొత్తగూడెం జిల్లా
17) **శ్రీమతి.కె.హేమాబాబ్జి,** భీమవరం, ప.గో.జిల్లా
18) **శ్రీమతి ఆర్.అనూరాధ,** రాయచోటి, కడప జిల్లా
19) **శ్రీమతి. యన్.ప్రేమలత,** కడప జిల్లా
20) **శ్రీ కె.జాన్ మోజెస్,** భద్రాద్రి, కొత్తగూడెం.
21) **శ్రీ కె.రవికుమార్,** హైదరాబాద్.
22) **శ్రీమతి. జి.రోజమ్మ,** వేటపాలెం, ప్రకాశం జిల్లా
23) **శ్రీమతి.వి.శారాబాయి,** భీమవరం, ప.గో.జిల్లా

## బైబిల్ క్విజ్ - 37 జవాబులు

**1.**యదార్థవంతులు (సామెతలు.2:21) **2.**జ్ఞానులు (3:35) **3.**భక్తిహీనులు(4:19)**4.**నరుని(5:21)**5.**జారత్వము జరిగించువాడు(6:32)**6.**ఉరి(7:23)**7.**ముత్యములు (8:11) **8.**పరిశుద్ధదేవుని గూర్చిన తెలివియే (9:10) **9.** నీతిమంతుని (10:16) **10.** ధనమును (11:28) **11.** జీవము (12:28) **12.**గద్దింపు (13:18) **13.** దీర్ఘశాంతము గలవాడు (14:29) **14.** భక్తిహీనులకు(15:29) **15.** రాజు (16:10) **16.** మితముగా మాటలాడువారు (17:27) **17.** నాలుక (18:21) **18.** యెహోవా (19:21) **19.** ఆలోచన (20:18) **20.** భక్తిహీనులు (21:27)



# అక్షరయజ్ఞం



## బైబిల్ క్విజ్ - 38

సామెతలు 22 నుండి 31 మరియు
ప్రసంగి 1 నుండి 10 వరకు

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఎవరితో సహవాసము చేయకూడదు?(సామెతలు 22అ)
2. చింపిగుడ్డలు ధరించుటకు కారణమగునది ఏది? (23అ)
3. ఆపత్కాలమునందు ఎవరు కూలుదురు? (24అ)
4. యెముకలను నలుగగొట్టునది ఏది? (25అ)
5. బుద్ధిహీనునికి ఏమి గిట్టదు? (26అ)
6. శాశ్వితము కానిది ఏది? (27అ)
7. ఎవరికి లేమి కలుగదు? (28అ)
8. ఎవరు ఘనతనొందును? (29అ)
9. ఠీవితో నడుచునవి ఎన్ని? (30అ)
10. ఎటువంటి భార్య దొరుకుట అరుదు? (31అ)
11. ఏది లెక్కకు రాదు? (ప్రసంగి 1అ)
12. ఎవరు చీకటియందు నడుచుచున్నాడు? (2అ)
13. సమస్తము ఎక్కడికి తిరిగిపోవును? (3అ)
14. ముసలి రాజు కంటే ఎవరు శ్రేష్ఠుడు? (4అ)
15. ఎవరు సుఖనిద్ర నొందుదురు? (5అ)
16. మనుష్యుల ప్రయాసమంతయు--- గదా! (6అ)
17. దూరముగాను బహు లోతుగా ఉన్నది ఏది? (7అ)
18. ఎవరికిని వశము కానిది ఏది?(8అ)
19. యుద్ధాయుధముల కంటే శ్రేష్ఠమైనది ఏది? (9అ)
20. దేని చేత ఇంటికప్పు దిగబడిపోవును? (10అ)

**గమనిక :-** మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-38"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నా దూత" (బాప్తిస్మమిచ్చు యోహాను కథ)**
**అను పుస్తకము (వెల రూ. 50/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

### సీరియల్ నంబరు
మరియు మీ
### ఫోన్ (మొబైల్) నంబరు
తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

లక్కీడిప్ ద్వారా **"నా స్నేహితుడు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి సిహెచ్. సుభాషిణి**, గుడివాడ, కృష్ణా జిల్లా

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పేరు తెలీదు (బ్యాంక్ అకౌంట్ ద్వారా అక్టో.12వ తేది) | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జీ, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

**ఫిబ్రవరి నెలలో చందాకట్టిన వారు**

| | |
|---|---|
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| కుమారి సి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**